# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

## దంచి కొడుతున్న వానలు!



సంపుటి : 09 సంచిక : 196 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 24 - జూలై- 2025

## 2020లో గాల్వన్ లోయ వద్ద భారత్-చైనా బలగాల ఘర్షణలు

చైనా టూరిస్టులకు వీసాలు నిలిపివేసిన భారత్

ఇటీవల కాలంలో సత్ఫలితాలు ఇస్తున్న చర్చలు

చైనా పౌరులకు టూరిస్టు వీసాలు జారీ చేయాలని భారత్ నిర్ణయం



గాల్వన్ వద్ద 2020లో జరిగిన సరిహద్దు ఘర్షణల తర్వాత చైనా పౌరులకు పర్యాటక వీసాలను భారత్ నిలిపివేయడం తెలిసిందే. అయితే, గత కొంతకాలంగా చైనా వైఖరిలో మార్పు వచ్చింది. మిగతా..2లో

## మా దేశంలో పర్యటించండి... నారా లోకేశ్ ను ఆహ్వానించిన యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్

విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్ సదస్సు


హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్, యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్

యూఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకుంటామన్న లోకేశ్



అమరావతి :డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హెూటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఆంధ్రప్రదేశ్ సదస్సులో ఆయన పాల్గొని, ఎఐ మరియు డేటా సెంటర్లపై మిగతా..2లో

## హైదరాబాద్ వాసులకు రెడ్ అలర్ట్



- హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం మరో కీలక సూచన చేసింది.
- జులై 23, 24 తేదీల్లో హైదరాబాద్ నగరంతోపాటు పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశముందని తెలిపింది.

హైదరాబాద్, జులై 23: తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని మిగతా..2లో

## మళ్ళీ వచ్చాక.. ప్రభుత్వానికి పార్టీకి సమ న్యాయం

- కేసీఆర్ మళ్లీ కీలకం కావాలంటే, లోకల్ బాడీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలి..
- ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు .. రేవంత్ రెడ్డికి లొల్లి ఎక్కువ అంటూ చెప్పుకొచ్చారు కేటీఆర్.
- మళ్ళీ అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వానికి, పార్టీకి సమ న్యాయం చేస్తామని..



2

## కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం

- అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు వెల్లడి
- సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయన్న సీఎం
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రిజర్వేషన్లను తీసేశాక తెలంగాణలో మాట్లాడాలని డిమాండ్
- తమ రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదన్న రేవంత్ రెడ్డి



మిగతాది 2లో

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరగా ఆమోదిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించినట్లు చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించామని తెలిపారు. ఈ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లు అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో సెప్టెంబర్ లోపు

## ఏఐతో ఉద్యోగాలు.. మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు



2

- క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్ అవుతుందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు.
- ఎవ్వరూ క్వాంటమ్ గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటమ్ కంప్యూటింగ్ యూస్ కేసుల గురించి మాట్లాడుతున్నామని తెలిపారు.
- ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకుని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## పెట్టుబడులకు ఏపీ అనుకూలమైన ప్రదేశం

విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సు

- యూఏఈకి చెందిన పారిశ్రామికవేత్తలతో సదస్సులో చర్చలు
- సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని విజయవాడలో జరుగుతున్న ఇన్వెస్టోపియా సదస్సు వేదిక
- ప్రపంచవ్యాప్తంగా పర్యటించే సమయంలో 25 శాతాన్ని ఏపీపై వెచ్చించాలని యూఏఈ మంత్రిని సీఎం కోరారు.



ఢిల్లీ : అంతర్జాతీయ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ ముఖద్వారంగా మారుతోందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. సంక్షోభాలనూ అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్న చంద్రబాబు ఆ విషయంలో యూఏఈ అందరికీ ఆదర్శమన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని విజయవాడలో జరుగుతున్న ఇన్వెస్టోపియా సదస్సు వేదికగా యూఏఈ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. ఏపీతో కలిసి పని చేయాలని ముందుకొస్తే 100 శాతం సహకరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించడమే లక్ష్యంగా మిగతా..2లో

## ఏపీలో పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమం




- మంత్రి నాదెండ్ల అధ్యక్షతన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం
- త్వరలో పీ4 వెబ్ సైట్ ప్రారంభం

అమరావతి :ప్రపంచ దేశాలకు పెద్ద సవాలుగా మారిన పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పీ4 పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం' అనే సమగ్ర విధానాన్ని రూపొందించిందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మిగతా..2లో

## పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌లపై పార్లమెంట్‌లో చర్చ

- పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ పై వచ్చే వారం పార్లమెంట్ లో చర్చ
- ప్రధాని మోదీ మాట్లాడతారా, లేదా అనేది సస్పెన్స్



ఢిల్లీ :పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్?పై వచ్చే వారం ప్రారంభంలో పార్లమెంట్?లో చర్చ జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా లోక్?సభ, రాజ్యసభ రెండింటిలోనూ దాదాపు 16 గంటల పాటు చర్చ నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు జులై 21న జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటి (బీఏసీ) సమావేశంలో లోక్?సభలో ఆపరేషన్ సిందూర్?పై చర్చకు ప్రభుత్వం అంగీకరించింది. కానీ, ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడతారా, లేదా అనే దానిపై క్లారిటీ ఇవ్వలేదు. అయితే మోదీ ఈ అంశంపై మాట్లాడాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. కానీ బుధవారం రాజ్యసభ బీఏసీ సమావేశంలో మిగతా..2లో

## ధన్‌ఖడ్ రాజీనామా.. ఉపరాష్ట్రపతి రేసులో నితీశ్, థరూర్..?

- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేశారు.
- కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ గత కొంతకాలంగా కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ వస్తున్నారు.
- రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. దీంతో ఆయన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు.



దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. దీంతో ఆయన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. ఆయన రాజీనామాతో దేశంలో అత్యున్నత స్థానం ఖాళీ అయ్యింది. ఈ నేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. మిగతా..2లో

### ఏఐతో ఉద్యోగాలు..

## మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మన మిత్ర ద్వారా మెరుగైన సేవలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. గతంలో ఎయిర్‌పోర్ట్ ఎలా ఒక ప్రాంతం రూపురేఖలు మార్చిందో చూశామని తెలిపారు. తెలంగాణ జీడీపీలో ఎయిర్‌పోర్ట్ వల్ల ఆదాయం 17శాతం నుంచి 18శాతానికి పెరిగిందని వివరించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ఇవాళ(బుధవారం, జులై 23) విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్- యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై మంత్రి నారా లోకేష్ ఈ సదస్సులో ప్రసంగించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్ అవుతుందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఎవ్వరూ క్వాంటమ్ గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటమ్ యూజ్ కేసుల గురించి మాట్లాడుతున్నామని తెలిపారు. ఏఐ మంత్రిని కలిగి ఉన్నా మొదటి దేశం యూఏఈ అని వెల్లడించారు. ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకుని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని కొంతమందిలో ఆందోళన ఉందని.. అయితే పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలు తెచ్చిందని అన్నారు. అలా ఏఐ కూడా చాలా ఉద్యోగాలు తెస్తోందని.. ఏఐ మనకు వే ఆఫ్ లైఫ్ అని చెప్పారు. దీన్ని బేసిక్ డ్రాఫ్టింగ్‌కు వాడతానని చెప్పుకొచ్చారు లోకేశ్. ఈ సమావేశం సారాంశాన్ని సమ్మరైజ్ చేయడానికి ఏఐని ఉపయోగిస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే కేంద్రం త్వరగా బిల్లును ఆమోదించాలని కోరారు. రిజర్వేషన్ల అంశంపై బీజేపీ నాయకత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తొలగించాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అంటున్నారని, కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం ఉంటుందా? అని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించాకే బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాలను పేర్కొనలేదని అన్నారు. తమకు ఏ కులం లేదని 3.99 శాతం మంది చెప్పారని ముఖ్యమంత్రి అన్నారు. కులగణన సర్వే డేటాను ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో పెడతామని అన్నారు. తాము కల్పించే రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదని స్పష్టం చేశారు. పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం నిబంధన దాటిపోయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డురాని నిబంధనలు బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తున్నాయా? అని ధ్వజమెత్తారు. కేంద్ర పదవుల్లోనూ బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీని తొలగించారని, ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారని ఆయన అన్నారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.

## 2020లో గాల్వన్ లోయ వద్ద భారత్ -చైనా బలగాల ఘర్షణలు

భారత్-చైనా మధ్య పలు చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. చైనా పర్యాటకులకు తిరిగి వీసాలు మంజూరు చేయాలని భారత్ నిర్ణయించింది. ఈ నిర్ణయం జూలై 24 నుంచి అమలులోకి వస్తుందని చైనాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా దెబ్బతిన్న సంబంధాలను మెరుగుపరచడం దీని లక్ష్యం. గాల్వాన్ ఘర్షణల తర్వాత భారత్ చైనా పెట్టుబడులు, యాప్‌లపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఏర్పడిన దౌత్యపరమైన స్తంభన తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. 2022లో భారతీయ విద్యార్థులకు, వ్యాపార యాత్రికులకు చైనా వీసాలను తిరిగి ప్రారంభించినప్పటికీ, భారత్ మాత్రం చైనా పౌరులకు పర్యాటక వీసాల జారీని ఇప్పటివరకు నిలిపి ఉంచింది. తాజాగా, భారత్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని చైనా స్వాగతించింది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ, నిరంతర చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశాలతో దౌత్యపరమైన వాతావరణం మెరుగుపడుతున్న సంకేతాలు ఉన్నప్పటికీ... 3,800 కిలోమీటర్ల వివాదాస్పద సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. ఇరుదేశాల సంబంధాలు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి రావాలంటే.... సైనిక ప్రతిష్టంభనను పరిష్కరించడం, వాణిజ్య ఆంక్షలను ఎత్తివేయడం అవసరమని భారత విదేశాంగ మంత్రి నొక్కి చెప్పారు.

## మా దేశంలో పర్యటించండి... నారా లోకేశ్ ను ఆహ్వానించిన యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్

జరిగిన చర్చలో మాట్లాడారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత అభివృద్ధిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నామని, ప్రపంచంలోనే తొలిసారి ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన దేశం యుఎఈ అని లోకేశ్ గుర్తు చేశారు. యుఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో యుఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్ బిన్ తక్ అల్ మరితో మంత్రి లోకేశ్ సమావేశమై, రెన్యూవబుల్ ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ గవర్నెన్స్, ఏఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ఈ రంగాల్లో సహకారం అందించాలని యుఏఈని కోరగా, అబ్దుల్ బిన్ సానుకూలంగా స్పందిస్తూ లోకేశ్ ను యుఏఈ పర్యటనకు ఆహ్వానించారు. ఈ సదస్సులో లోకేశ్ క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపైనా మాట్లాడారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను రాష్ట్ర రాజధాని అమరావతిలో జనవరి 2026లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ క్వాంటమ్ కంప్యూటర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నంను డేటా సిటీగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, అంతర్జాతీయ సంస్థలు విశాఖలో డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. విద్యారంగంలో సమూల మార్పులపై దృష్టి సారిస్తున్నామని, ఏఐ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కరిక్యులంలో చేర్చి, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు లోకేష్ తెలిపారు. రోజువారీ పరిపాలనలో ఏఐని వినియోగించి, ప్రజలకు సులభతరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'మనమిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, 600 రకాల పౌర సేవలను వేగవంతంగా అందిస్తున్నామని, ఇందుకోసం వివిధ శాఖలను అనుసంధానిస్తూ భారీ డేటా లేక్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జి42 ఇండియా సీఈఓ మను జైన్, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా పాల్గొన్నారు. ఏఐ, డేటా సెంటర్లు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు.

## మళ్ళీ వచ్చాక.. ప్రభుత్వానికి పార్టీకి సమ న్యాయం

హైదరాబాద్, జులై 23: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అన్నారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. ఇవాళ తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. 'పార్టీ పరంగా ఎన్నికల్లో ప్రతిష్ఠాత్మకంగా కొట్లాడుతాం. అభ్యర్థులకు అండగా ఉంటాం. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ క్యాడర్.. కాంగ్రెస్ హామీలు, మోసాలు చెప్పాలి. కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టకుంటే భవిష్యత్తులో మళ్ళీ నష్టపోతాం. బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు ప్రెస్ మీట్ పెట్టడం దారుణం. రేషన్ కార్డులు ఇవ్వటం గొప్ప పని కాదు.. అది ప్రభుత్వం బాధ్యత. బీఆర్ఎస్ హయాంలో ఆరున్నర లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. మల్కాజిగిరిలో ఇద్దరు కాంగ్రెస్ గుండాల ప్రవర్తనకు బుద్ది చెప్తాం. లోకల్ బాడీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తే.. కాంగ్రెస్ గూండాలు లైన్ లోకి వస్తారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు .. రేవంత్ రెడ్డికి లొల్లి ఎక్కువ. ఆరు గ్యారంటీల్లో.. మూడు మోసాలను ప్రజలకు వివరించాలి. ఒక్కో ముసలమ్మకు రేవంత్ ప్రభుత్వం 40వేల బాకీ ఉంది. పాలిచ్చే బర్రెను కాదని.. ఎగిరి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు భావిస్తున్నారు. నాట్లు అప్పుడు కాకుండా.. ఓట్లు అప్పుడు రైతుబంధు వేసి సంబురాలు చేసుకోమంటున్నాడు. ప్రభుత్వాన్ని నడిపే సమర్థత లేక.. రేవంత్ రెడ్డి కేసీఆర్ పై పడి ఏడుస్తున్నాడు. వచ్చే ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ఒక్క సీటును కూడా గెలవనీయం. ఎవరు గాడిదో.. ఎవరు గుర్రమో ప్రజలకు అర్థమైంది. కేసీఆర్‌కు నిజమైన తమ్ముడిగా జగదీష్ రెడ్డి వీరోచిత పోరాటం చేస్తున్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వానికి, పార్టీకి సమ న్యాయం చేస్తాం.' అని కేటీఆర్ చెప్పుకొచ్చారు

## అంకురాలకు ఆరు సూత్రాలు

స్టార్టప్‌ల సామర్థ్యాన్ని పెంచేందుకు కొన్ని రాష్ట్రాలు అనుసరిస్తున్న మేలైన పద్ధతులను నీతి ఆయోగ్ ఇటీవలి నివేదికలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న టీజీ-ఐపాస్ విధానాన్ని ప్రత్యేకంగా పేర్కొంది. స్టార్టప్‌ల ప్రారంభానికి అవసరమైన హామీలు, అనుమతులు 15 రోజుల్లో అందించడంతోపాటు అనవసర ఆలస్యాన్ని నివారించేందుకు ఈ విధానం వీలు కల్పిస్తోంది. ఇలాంటి అండదండలు అన్నిచోట్లా అందితేనే స్టార్టప్‌ల ప్రగతి సాధ్యపడుతుంది. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు నీతి ఆయోగ్ మే నెలలో రెండు సమగ్ర నివేదికలు విడుదల చేసింది. మొదటి నివేదిక స్టార్టప్‌ల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు కావాల్సిన వ్యూహాత్మక ప్రణాళికను విపులీకరించింది. రెండోది స్టార్టప్‌ల విధానాలు నిర్లక్ష్యం చేసిన మధ్యమ స్థాయి వ్యాపార సంస్థల అభివృద్ధికి ఆరు సూచనలు చేసింది. 'మధ్యమ స్థాయి వాణిజ్య సంస్థల కోసం విధాన రూపకల్పన' శీర్షికతో రూపొందించిన నీతి ఆయోగ్ నివేదిక స్టార్టప్‌లలో నెలకొన్న అసమతౌల్యాన్ని బహిర్గతం చేసింది. దేశంలోని స్టార్టప్‌లలో 97శాతం సూక్ష్మ సంస్థలు కాగా, 2.7 శాతం చిన్న, 0.3శాతం మధ్యమ స్థాయికి చెందినవి. అంకుర ఎగుమతుల్లో 40శాతం మధ్యమ స్థాయి సంస్థలవే.

# పెట్టుబడులకు ఏపీ అనుకూలమైన ప్రదేశం

మొదటి పేజి తరువాయి

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన పారిశ్రామికవేత్తలతో చర్చించేందుకు విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్-ఏపీ పేరిట సదస్సు నిర్వహించారు. సీఎం చంద్రబాబు సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యూఏఈ ఆర్థిక, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితోపాటు, ఆ దేశానికి చెందిన వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్-యూఏఈ మధ్య ఆర్థిక సంబంధాల బలోపేతం, పెట్టుబడులు, భాగస్వామ్యాల ద్వారా పరస్పర వృద్ధి, ఇండో-యూఏఈ ఫుడ్ కారిడార్ సహా పలు అంశాలపై సదస్సులో చర్చించారు. తలసరి ఆదాయంలో యూఏఈతో పోటీ: పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యంత అనువైన ప్రాంతమన్న సీఎం చంద్రబాబు రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ముందుకొస్తే ఆ ప్రాజెక్టులకు తాను భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు. అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్‌లోనే ప్రాసెస్ మొత్తం పూర్తి చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా పర్యటించే సమయంలో 25 శాతాన్ని ఏపీపై వెచ్చించాలని యూఏఈ మంత్రిని సీఎం కోరారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్?డీపీ లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తలసరి ఆదాయం విషయంలో యూఏఈతో పోటీ పడుతున్నామని చెప్పారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు, యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి సమక్షంలో ఏపీ ఎకనమిక్ బోర్డు, యూఏఈ ఇన్వెస్టోపియా సంస్థలు పెట్టుబడులు సంబంధించిన అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఏపీకి ప్రత్యేకమైన అనుకూలతలు ఉన్నాయి. తూర్పు దిక్కున వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘమైన సముద్ర తీరం ఉంది. ప్రతి 50 కిలోమీటర్లకు ఓ పోర్టు ఉంది. వీటన్నింటినీ అనుసంధానిస్తున్నాం. ఇప్పటికే రాష్ట్రంలో 7-8 విమానాశ్రయాలు ఉన్నాయి. గంటలో విమానాశ్రయానికి చేరుకోవచ్చు. వ్యూహాత్మకంగానూ ఏపీ అత్యంత కీలకమైన భౌగోళిక పరిస్థితులను కలిగి ఉంది. రోడ్డురవాణా పరంగానూ దక్షిణ భారతంలో అమరావతి




సరిగ్గా మధ్యలో ఉంటుంది. జల వనరులు, వ్యవసాయ పరంగానూ అనువైన ప్రాంతం. పెట్టుబడిదారులకు ఇంతకంటే అనుకూలమైన ప్రదేశం ఇంకొకటి ఉండదు.- చంద్రబాబు, సీఎం పెట్టుబడులకు ఏపీ ముఖద్వారం: చంద్రబాబు నిత్యం ప్రజల సంక్షేమం, ఉపాధి కల్పన గురించే ఆలోచించే దార్శనిక నేత అని లులు ఇంటర్నేషనల్ సంస్థ సీఎండీ యూసుఫ్ అలీ ప్రశంసించారు. భారత్-యూఏఈ మధ్య ఆర్థిక బంధం బలోపేతంలో భాగంగా పెట్టుబడులకు ఏపీ ముఖద్వారంగా నిలవనుందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుతో దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో మొదటిసారి సమావేశమయ్యా. ఆంధ్రప్రదేశ్ కోసం ఏం చేయగలరు అని చంద్రబాబు నన్ను అడిగారు. విశాఖలో ఓ మెగా షాపింగ్ మాల్ నిర్మిస్తామని ప్రతిపాదించా. కొన్ని అనుకోని కారణాల వల్ల ఆ మెగా షాపింగ్ మాల్ నిర్మాణం ఆగిపోయింది. చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యాక మేం రాష్ట్రాన్ని సందర్శించి తిరిగి పెట్టుబడులు పెట్టేందుకు ధైర్యంగా ముందడుగు వేశాం. విశాఖలో మా మెగా షాపింగ్ మాల్ నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం.- యూసుఫ్ అలీ, లులు సీఎండీ యూఏఈకి కీలక భాగస్వామిగా ఏపీ: యూఏఈకి ఏపీ నమ్మకమైన భాగస్వామి అని యూఏఈ ఆర్థిక, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి అన్నారు. భారత్, యూఏఈ ఎకనామిక్ కారిడార్‌లో ఏపీ కీలక భాగస్వామిగా మారుతుందని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పచ్చదనం, అందమైన నదులు, సుందరమైన తీరం, మౌలిక సదుపాయాలు అబ్బురపరిచాయి. మౌలిక సదుపాయాల కల్పన, సాంకేతిక పరిజ్ఞానం, సుస్థిరతపై ఏపీ, యూఏఈ సంయుక్తంగా పనిచేయాలి. ఇన్వెస్టోపియా ద్వారా వీలైనన్ని ఎక్కువ పెట్టుబడులు రాబట్టడమే మా లక్ష్యం. ఏపీతో భాగస్వామ్యం బలంగా కొనసాగేందుకు కట్టుబడి ఉన్నాం. భారత్-యూఏఈ ఆర్థిక కారిడార్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక భాగస్వామిగా నిలుస్తుందన్న విశ్వాసం మాకు ఉంది.- అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి, యుఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి 45 శాతం రాయితీ: ఆంధ్రప్రదేశ్‌లోని విస్తృతమైన మౌలిక సదుపాయాలను పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలని మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. యూఏఈకి నమ్మకమైన భాగస్వామిగా ఏపీ ఉంటుందన్నారు. ఏపీ పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడిలో దాదాపు 45 శాతం రాయితీ ఇస్తున్నాం. 21 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేయడం ద్వారా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఏపీ తొలిస్థానంలో కొనసాగుతోంది. దేశంలోనే అత్యంత నైపుణ్యం కలిగిన యువత ఏపీ సొంతం. రాష్ట్రంలోని అనుకూల వాతావరణాన్ని వినియోగించుకొని ఆహారం, ఆర్థిక రంగాల్లో పరస్పర వృద్ధి సాధిద్దామని యూఏఈ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నా.

# పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌లపై పార్లమెంట్‌లో చర్చ

మొదటి పేజి తరువాయి

కూడా ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వలేదు. వాస్తవానికి ఏ విధమైన అంతరాయం లేకపోతే జులై 28న లోక్?సభలో, తరువాతి రోజు రాజ్యసభలో ఈ పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్?పై చర్చ జరగవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. అయితే బిహార్ అసెంబ్లీ? ఎన్నికలకు ముందు ఎలక్షన్ కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్? రివిజన్? (ఎస్?ఐఆర్?)పై ప్రతిపక్షాలు పార్లమెంట్?లో నిరసనలు వ్యక్తం చేశాయి. అలాగే ఆపరేషన్ సిందూర్, ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై చర్చకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై మండిపడ్డాయి. దీనితో కొన్ని అంశాలు తప్ప ఉభయ సభలలో చాలా కార్యక్రమాలు తుడిచిపెట్టుకుపోయాయి.

### ప్రధాని మోదీ మాట్లాడతారా?

ఆపరేషన్ సిందూర్?పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించాలని మొదటి నుంచి ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఈ



అంశాలపై చర్చకు ఒప్పుకున్న ప్రభుత్వం, మోదీ వీటిపై స్పందిస్తారా? లేదా? అనే విషయంపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఎందుకంటే మోదీ బుధవారం నాలుగు రోజుల విదేశీ పర్యటనకు వెళ్లారు. పహల్గాం పాక్? ఉగ్రవాదులు చేసిన దాడిలో 26 మంది పర్యటకులు మరణించారు. దీనితో భారత్? ఆపరేషన్ సిందూర్ చేపట్టి, పాక్?, పీఓకేల్లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసి వాటిని నేలమట్టం చేసింది. తర్వాత భారత్, పాక్ మధ్య ఘర్షణలు చెలరేగాయి. చివరికి భారత్? దెబ్బకు పాక్ తోక ముడిచి, సంధికి అంగీకరించింది. అయితే ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని భారత్ చెబుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో భారత పార్లమెంట్?లో ఆ అంశాలపై చర్చ జరిగితే అది ప్రపంచం దృష్టిని కూడా ఆకర్షిస్తుందని ఓ బీజేపీ నాయకుడు అన్నారు. "ఉగ్రవాదంపై భారత ప్రభుత్వ దృఢ ప్రతిస్పందనను తెలియజేయడానికి, అలాగే అనేక అంశాలపై తన వైఖరిని తెలియజేయడానికి ప్రధాని మోదీ ఈ సందర్భాన్ని ఉపయోగించుకోవచ్చు" అని సదరు బీజేపీ నేత అభిప్రాయపడ్డారు. అయితే మోదీ కచ్చితంగా మాట్లాడతారా, లేదా అనే అంశంపై ఆయన కూడా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.


### మోదీ హాజరు కావాల్సిందే!

రాజ్యసభ బీఏసీ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ డిప్యూటీ లీడర్? ప్రమోద్ తివారీ, చర్చ సమయంలో ప్రధాని మోదీ కచ్చితంగా హాజరు కావాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. జగదీప్ ధన్?ఖడ్? ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత జరిగిన రాజ్యసభ తొలి బీఏసీ సమావేశం ఇది. ఎందుకంటే ధన్?ఖడ్ ఇది వరకే 2 బీఏసీ సమావేశాలకు అధ్యక్షత వహించారు. ఇప్పుడు మూడోది ఆయన లేకుండానే జరిగింది. ఎందుకంటే ఉపరాష్ట్రపతి రాజ్యసభకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్?గా వ్యవహరిస్తారు

# హైదరాబాద్ వాసులకు రెడ్ అలర్ట్

మొదటి పేజి తరువాయి

వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. దాదాపు 20 సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని చెప్పింది. అలాగే నిర్మల్, నిజామాబాద్ జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని సూచించింది. ఆ యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వాతావరణ శాఖ సూచించింది. ఇక బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం మరో కీలక సూచన చేసింది. జులై 23, 24 తేదీల్లో హైదరాబాద్ నగరంతోపాటు పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. బుధవారం అంటే.. ఈ రోజు సాయంత్రం లేకుంటే రాత్రి సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈ గాలులు వీస్తాయని తెలిపింది. ఈ నేపథ్యంలో రహదారులపై భారీగా వర్షపు నీరు నిలుస్తుందని పేర్కొంది. పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడనుందంది. అదే విధంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశముందని వివరించింది. భారీ వర్షాల కారణంగా.. డ్రైనేజ్‌లోని నీరు సైతం పొంగి ప్రవహించనుందని పేర్కొంది. దీంతో రహదారులపై వాన నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీకి స్పష్టం చేసినట్లు తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో పలు జాగ్రత్తలు పాటించాలని



ప్రజలకు సూచించింది. ఇక ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు రోడ్డు, రైల్వే శాఖను అప్రమత్తం చేసినట్లు వివరించింది. ఇక జులై 24వ తేదీ అంటే.. గురువారం సైతం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. ఈ సమయంలో ప్రజలు సైతం చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈదురు గాలుల కారణంగా భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగే అవకాశముందని చెప్పింది. అలాగే డ్రైనేజ్ సైతం పొంగి ప్రవహిస్తుందని చెప్పింది. ఈదుర గాలులతో కూడిన భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులకు కీలక సూచన చేసింది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా హైదరాబాద్‌లోని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

### ధన్‌ఖడ్ రాజీనామా.. ఉపరాష్ట్రపతి రేసులో నితీశ్, థరూర్..?

అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ , కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. నిశీత్ కుమార్ కొన్నేళ్లపాటూ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. అయితే, త్వరలో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. దీంతో ఇక ఆయన్ని సీఎం కుర్చీ నుంచి తప్పించి కొత్త తరానికి అవకాశం ఇవ్వాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో నిశీత్ కూడా ఉపరాష్ట్రపతి పదవి ఆశిస్తున్నట్లు గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయన పేరు తెరపైకి వచ్చింది. ఇక కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ గత కొంతకాలంగా కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చర్యలను సమర్థిస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. అయినా అవేవీ పట్టించుకోకుండా విమర్శలకు దీటుగా బదులిస్తున్నారు. త్వరలో ఆయన హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పి కమలం పార్టీతో జతకట్టే అవకాశాలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారం వేళ ఉపరాష్ట్రపతి పదవికి ఆయన పేరు తెరపైకి వచ్చింది. వీరితోపాటు జనతాదళ్ (యునైటెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా లేదంటే ఢిల్లీ ఎల్జీ సక్సేనాలో ఎవరికో ఒకరికి అవకాశం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో తీవ్రంగా చర్చనడుతోంది. అయితే, దీనిపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే.

# ఏపీలో పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమం

మొదటి పేజి తరువాయి

మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం అనంతరం ఆయన అధికారులతో కలిసి పీ4 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం వివరాలతో త్వరలో వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.

### ఎన్నారైలు, తెనాలి వాసుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన తెనాలి వాసుల సహకారం తీసుకుంటామని, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళికను చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా ఎక్కువ మంది మహిళలకు, యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. 2047 విజన్... 2029 నాటికి 50 లక్షల కుటుంబాలకు మద్దతు కూటమి ప్రభుత్వం 2047 విజన్‌లో భాగంగా, 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించిందని మంత్రి వివరించారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి అవసరమైన మద్దతు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నిరుపేద కుటుంబాలను "బంగారు కుటుంబాలుగా" మార్చడమే పీ4 ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.



### తెనాలి నియోజకవర్గంలో పీ4 అమలు

తెనాలి నియోజకవర్గంలో సుమారు 14,280 బంగారు కుటుంబాలను ఇప్పటికే గుర్తించామని, వారికి అండగా నిలిచేందుకు 376 మంది వ్యక్తులు ముందుకు వచ్చారని మంత్రి నాదెండ్ల తెలిపారు. వీరు దాదాపు 3,289 మందిని దత్తత తీసుకున్నారని చెప్పారు. డేటా వెరిఫికేషన్ అనంతరం, వీరి సహాయంతో ఆ కుటుంబాలకు ఉపాధి, విద్యకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి వైద్య సహాయం వంటి అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు. త్వరలో తెనాలిలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్‌గా మారుతుందని మంత్రి నాదెండ్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి. సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, కొల్లిపర ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ధన్‌ఖడ్ రాజీనామా మిగిల్చిన ప్రశ్నలు

'ఆయనకు రాజ్యాంగం గురించి అద్భుతమైన పరిజ్ఞానం ఉన్నది. చట్టసభల వ్యవహారాలు ఆయనకు కొట్టిన పిండి..' ఇవి, ఉపరాష్ట్రపతిగా జగదీప్ ధన్‌ఖడ్‌ను ఎంపిక చేసుకున్నప్పుడు ఆయనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కురిపించిన ప్రశంసలు. సాగుచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నప్పుడు వారిలో అత్యధికంగా ఉన్న జాట్ రైతులను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నంలో భాగంగా ధన్‌ఖడ్‌ను ఉపరాష్ట్రపతిగా బీజేపీ ఎంపిక చేసింది. ఆయనను కిసాన్ పుత్రుడని, పరిపాలనా వ్యవహారాల్లో సమర్థుడని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా నాడు కొనియాడారు. అలాంటి ధన్‌ఖడ్ తాను ఆరోగ్యకారణాల రీత్యా రాజీనామా చేస్తున్నానంటే బీజేపీ ఎందుకు వదులుకున్నది? అసలు నిజంగా ఆరోగ్య కారణాల వల్లే ఆయన తప్పుకున్నారా? సోమవారం ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు ప్రతిపక్షాలకు ఎన్నో అస్త్రాలను అందించాయి. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌లో భారతదేశం అయిదు యుద్ధ విమానాలను కోల్పోయిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వారం రోజుల క్రితం ప్రకటనలు చేయడం, రక్షణదళాల ప్రధానాధిపతి ఈ ప్రకటనను ఖండించకపోవడం ప్రతిపక్షాలకు ఉత్సాహాన్నందించింది. ఆపరేషన్ సిందూర్‌తో పాటు బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఆత్మరక్షణలో పడేయాలని ప్రతిపక్షాలు సమాయత్తమవుతున్న నేపథ్యంలో జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా పరిస్థితిని మరింత అయోమయంగా మార్చిందనడంలో సందేహం లేదు. దేశంలో రెండవ అత్యంత ఉన్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి రాజీనామా చేయడం సహజంగానే సంచలనం సృష్టించింది. 2019లో ధన్‌ఖడ్‌ను పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా నియమించినప్పుడు ఆయన గురించి ఎవరికీ పెద్దగా తెలియదు. 1987లో రైతు నేత దేవీలాల్ ఢిల్లీలో రైతుల ధర్నా నిర్వహించినప్పుడు ధన్‌ఖడ్ తన ఝున్‌ఝున్ ప్రాంతం నుంచి దాదాపు 500 వాహనాల్లో రైతులను సమీకరించి తీసుకువచ్చి ఆయనకు సన్నిహితుడయ్యాడు. దీనితో 1989లో ఝున్‌ఝున్ నియోజకవర్గం నుంచి ధన్‌ఖడ్‌కు జనతాదళ్ తరఫున ఎంపీ సీటు ఇచ్చి స్వయంగా ప్రచారం చేసి గెలిపించడమే కాక విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రభుత్వంలో సహాయమంత్రి పదవి కూడా ఇప్పించారు. దేవీలాల్‌ను వీపీ సింగ్ ఉపప్రధాని పదవి నుంచి తొలగించినప్పుడు ధన్‌ఖడ్ కూడా రాజీనామా చేసి ఆయనకు అండగా నిలిచారు. వీపీ సింగ్ తర్వాత ప్రధాని అయిన చంద్రశేఖర్ మంత్రివర్గంలో కూడా ధన్‌ఖడ్ కొనసాగారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధానమంత్రి అయినప్పుడు జనతాదళ్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతల్లో లాల్‌బహదూర్ శాస్త్రి కుమారుడు అనిల్ శాస్త్రి, ధన్‌ఖడ్ కూడా ఉన్నారు. ఎంపీగా ఓడిపోవడంతో కాంగ్రెస్ ఆయనకు 1993లో రాజస్థాన్‌లో కిషన్‌ఘర్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత ఆర్ఎస్ఎస్‌ను ధన్‌ఖడ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆర్ఎస్ఎస్ లాంటి తీవ్రవాద సంస్థకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్థానం లేదని ఆయన శాసన సభలో తీవ్రంగా విమర్శించారు. ఇదంతా గతం. 1998లో మళ్లీ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత ఆయన రాజకీయాలను వదిలి న్యాయవాద వృత్తిలో నిమగ్నమయ్యారు. దాదాపు అయిదేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉండి ఏ బీజేపీనైతే తాను తీవ్రంగా విమర్శించారో అదే పార్టీలో ఆయన చేరారు. దరిమిలా చాలా కాలం బీజేపీ లీగల్ సెల్‌లో పనిచేసిన తర్వాత ఆయనకు 2016లో ఆ సెల్ సారథ్యం లభించింది. రామజన్మభూమి కేసుల్లోనూ, ఉగ్రవాద కేసుల్లోను బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలకు న్యాయ సహాయం అందించేవారు. ధన్‌ఖడ్‌పై మోదీ దృష్టి ఎలా పడిందో కాని 2019లో ఆయనను ఏకంగా పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా నియమించారు. మూడు సంవత్సరాల పాటు అనేక బిల్లులను తొక్కిపెట్టడం, తీవ్ర విమర్శలు చేయడం వంటి పనులతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ముప్పుతిప్పలు పెట్టిన తర్వాత జగదీప్ ధన్‌ఖడ్‌ను ఉపరాష్ట్రపతి వంటి కీలక పదవిలో నియమించారు. రెండు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కనుమరుగై ఉన్న జగదీప్ ధన్‌ఖడ్‌ను నరేంద్రమోదీ ఏ కారణాలరీత్యా చేరదీశారో తెలియదు. అయితే అదే వ్యక్తిని అనూహ్యంగా పదవి నుంచి తప్పించడం లేదా తప్పుకుంటే చూస్తూ ఉండడం మాత్రం ఆశ్చర్యకరం. న్యాయవ్యవహారాల్లో ధన్‌ఖడ్ పెద్దగా నిపుణుడు కాదని, ఒకటి రెండు ముఖ్యమైన కేసులు తప్ప గొప్ప కేసులు ఏవీ వాదించిన దాఖలాలు లేవని అనేకమంది న్యాయ నిపుణుల అభిప్రాయం. అలాంటి వ్యక్తిని రాజ్యాంగ వ్యవహారాల్లో గొప్ప పరిజ్ఞానం ఉన్న వ్యక్తిగా ప్రశంసిస్తూ అనుభవజ్ఞుడైన వెంకయ్యనాయుడు స్థానంలో మోదీ నియమించినప్పుడు ఆశ్చర్యపోని ఎంపీలు లేరు. ఇప్పుడు ఆయనను తొలగించడం కూడా అంతే ఆశ్చర్యం కలిగిస్తోంది. రాజకీయాల్లో ఒక వ్యక్తి ఉత్థాన పతనాలు ఎలా జరుగుతాయన్నదానికి జగదీప్ ధన్‌ఖడ్ జీవితమే నిదర్శనం. గవర్నర్ పదవిలో ఉండగా పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ బలోపేతం కావడానికి కారకుడై, బీజేపీ ఏజెంట్‌గా ముద్రపడిన ధన్‌ఖడ్ రాజ్యసభ చైర్మన్‌గా కూడా దాదాపు బీజేపీ నాయకుడుగానే వ్యవహరించారు! ప్రతిపక్ష సభ్యులను ఎంతగా కట్టడి చేయాలో అంతగా కట్టడి చేశారు. విపక్ష సభ్యులు మాట్లాడుతుంటే మాటిమాటికీ అడ్డుతగిలేవారు. పార్లమెంట్‌లో గత ఏడాది భద్రతా వైఫల్యం జరిగినప్పుడు నిరసన తెలిపిన ప్రతిపక్ష ఎంపీలను సభ నుంచి సస్పెండ్ చేశారు. ఒక దశలో ఆయనను తొలగించేందుకు ప్రతిపక్షాలు నోటీసు కూడా ఇచ్చాయి. పూర్వ ఉపరాష్ట్రపతి హోదాలో వెంకయ్య ఒకసారి విందు ఇచ్చినప్పుడు 'మీ హయంలోనే పరిస్థితులు బాగుండేవి' అని పలువురు ప్రతిపక్షసభ్యులు ఆయన వద్ద వాపోయారు. న్యాయవ్యవస్థతో కూడా జగదీప్ ధన్‌ఖడ్ బలంగా ఢీకొన్నారు. న్యాయమూర్తుల నియామకంపై రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కూడా తీవ్రంగా తప్పుపట్టారు.

## కట్టుకథల కుట్ర సర్కార్!





కుట్రలు తప్ప తెలియనివాడికీ, వంచనతప్ప మరేదీ చేతగానివాడికీ మనుగడ కోసం కట్టుకథలను ఆశ్రయించటం తప్ప దిక్కులేదు. ఈవీఎంల మాయాజాలంతో ఏపీలో నిరుడు గద్దెనెక్కింది మొదలు కూటమి ప్రభుత్వం రౌడీలనూ, గూండాలనూ ప్రోత్సహించి హత్యలకూ, దౌర్జన్యాలకూ తెగబడటంతో పాటు తప్పుడు కేసులతో చెలరేగిపోతోంది. రెడ్ బుక్‌లో సరికొత్త అంకం లిక్కర్ స్కాం! ఆ పేరిట ఇప్పటికే కొంతమంది మాజీ అధికారులను జైలుపాలు చేసిన ప్రభుత్వం, తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసింది. విద్యార్థి రాజకీయాల నాటినుంచీ తనకు బద్ధ వ్యతిరేకి అయిన మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై కక్ష తీర్చుకోవటానికే ఆయన కుమారుడు మిథున్‌రెడ్డిని ఇందులో ఇరికించారన్నది బహిరంగ రహస్యం. 2014%-%19 మధ్య అధికారం వెలగబెడుతున్నప్పుడు తన బినామీలకూ, సన్నిహితులకూ నిబంధనలు కాదని డిస్టిలరీలు పెట్టుకోవటానికి, మద్యం ఉత్పత్తికి ఎడాపెడా అనుమతులిచ్చి చీకటి జీవోల సాక్షిగా దొరికిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు కుంభకోణానికి ఆస్కారమే లేనిచోట ఏదో జరిగిపోయిందంటూ ఊదరగొడుతున్నారు. 'ఆత్రగాడికి బుద్ధి మట్టు' అనే నానుడి ఉత్తపుణ్యాన రాలేదు. ఎదుటివారిపై బురద చల్లి ఏదోరకంగా వారికి అవినీతి మకిలి అంటిద్దామని తండ్రీకొడుకులు పడుతున్న తాపత్రయం వాస్తవాల ముందు బొక్కబోర్లా పడుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో తీసుకొచ్చిన మద్యం విధానంలో కొత్తగా ఒక్కటంటే ఒక్క డిస్టిలరీకి అనుమతినిచ్చిన వైనం లేదు. సరిగదా... అంతకుముందు టీడీపీ ఏలుబడిలో చెలరేగిన మద్యం మాఫియా నడ్డి విరగ్గొట్టి, మద్యం దుకాణాలన్నిటినీ ప్రభుత్వపరం చేశారు. వాటి సంఖ్యను గణనీయంగా తగ్గించారు. మద్యం విక్రయ వేళల్ని కుదించారు. బాబు హయాంలో తామర తంపరగా పెరిగిపోయి, ఊరూవాడా జనం మూల్గులు పీల్చిన బెల్ట్ షాపుల జాడే లేకుండా చేశారు. పర్మిట్ రూమ్‌ల దందా అడ్డుకున్నారు. ఆ విధానం కారణంగా తమ అక్రమ సంపాదన నిలిచిపోగా లబోదిబోమని అప్పట్లో గగ్గోలు పెట్టింది తెలుగు దేశీయులే. మద్యపాన ప్రియుల్ని తగ్గించటానికి ఇన్ని చేసిన జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏకంగా రూ. 3,500 కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడిందట! అందులో భారీమొత్తం డొల్ల కంపెనీల ద్వారా దుబాయ్‌కి తరలిపోయిందట!! ఇంగితజ్ఞానం వున్నవారెవరికైనా ఇందులోని కపట నాటకం అర్థమవుతుంది. బురద చల్లటానికి వీళ్లకంటూ ఒక పద్ధతుంటుంది. ముందు ఎల్లోమీడియాలో తప్పుడు కథనాలు వండివార్చుతారు. ఏదో జరిగిపోయిందంటూ ఆ మీడియా పెడబొబ్బలు పెడుతుంది. వాటిని ఆధారం చేసుకుని కేసులు రూపొందుతాయి. వాటిపై దర్యాప్తుకంటూ సీఐడీ ఆధ్వర్యాన సిట్ ఏర్పాటవుతుంది. ఏం చేయడానికీ పాలుబోని సిట్... ఎల్లోమీడియా తప్పుడు కథనాలనే రీసైక్లింగ్ చేసి చార్జిషీట్లుగా రూపొందిస్తుంది. అవి న్యాయస్థానం మెట్లెక్కకుండానే ఎల్లోమీడియాకు చేరతాయి. తమకు విశ్వసనీయంగా తెలిసిందంటూ ఆ మీడియా పతాక శీర్షికలతో పండగ చేసుకుంటుంది.

ఇంతకూ జనంలో ఇసుమంతైనా విశ్వసనీయత లేని ఈ మీడియాకు 'విశ్వసనీయంగా' చెప్పేవారెవరు? ఇంకెవరు... తండ్రీకొడుకులూ, వారి అడుగులకు మడుగులొత్తే వీర విధేయ అధికారులూ! తమ కథనాలే చార్జిషీట్లుగా అవతారమెత్తాయని, అవే న్యాయస్థానాల పరిశీలనకు పోతున్నాయని తెలియనట్టు, కొత్తగా ఆ రోజే బయట పడినట్టు ఎల్లోమీడియా వికృత విన్యాసాలకు తెగబడుతుంది. 13 వేల ఫోన్‌కాల్స్‌ట, వందలాది వాట్సాప్ చాటింగ్‌లట. దుబాయ్‌లో జల్సాలట. జనం నవ్విపోతారన్న వెరపే లేదు. వారిపట్ల జవాబుదారీతనం అసలే లేదు. జనానికిచ్చిన వాగ్దానాల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా నెరవేర్చకుండా ఏడాదికాలం మాయమాటలతో కాలక్షేపం చేసిన కూటమి సర్కారు ప్రజల దృష్టి మళ్లించటానికి ఎంచుకున్న సరికొత్త డ్రామా లిక్కర్ కుంభకోణం. పనిలో పనిగా ప్రత్యర్థులను ఇబ్బందిపెట్టడం దీని ఆంతర్యం. 2014%-%19 మధ్య అధికారం వెలగబెడుతుండగా తన అంతేవాసులకు అడ్డగోలుగా లబ్ధి చేకూర్చి ఖజానాను కొల్లగొట్టింది చంద్రబాబే. ఇది వైఎస్సార్ కాంగ్రెస్ ఆరోపణ కాదు. సాక్షాత్తూ రాజ్యాంగబద్ధ సంస్థ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విప్పిచెప్పిన లోగుట్టు. గుట్టుచప్పుడు కాకుండా స్వయంగా సంతకాలు చేసిన బాబు నిర్వాకం కారణంగా ఖజానాకు 2015%-%19 మధ్య రూ. 5,200 కోట్ల మేర గండి పడిందని ఆ సంస్థ బయటపెట్టింది. ఇదిగాక ఎంఆర్‌పీ కన్నా 20 శాతం అధిక ధరలకు విక్రయించి మరో రూ. 20,000 కోట్లు కొల్లగొట్టారని బయటపడటంతో 2023లో కేసు నమోదైన కారణంగా బాబు, ఆయన అనుచరగణం బెయిల్ కూడా తీసుకున్నారు. మళ్లీ అధికారంలోకొచ్చాక ఈ దోపిడీ మరింత విశృంఖలంగా పెరిగింది. తమ మద్యం కుంభకోణాన్ని చూసీచూడనట్టు వదిలేయకుండా కేసులుపెట్టి నడిబజారులో నిలబెట్టినందుకే బాబు కక్షతో రగిలిపోతున్నారు. పర్యవసానంగానే తాజా కేసు. జగన్ ప్రభుత్వ కొత్త మద్యం విధానంపై వాస్తవానికి 2021లోనే టీడీపీ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)కు ఫిర్యాదుచేసింది. అందులో మొహం వాచేలా తీర్పు వెలువడింది. ఎలాంటి అవకతవకలూ జరగలేదని, మద్యం కొనుగోళ్ల విధానం పారదర్శకంగా వున్నదని సీసీఐ తేల్చిచెప్పింది. ఒకసారి ఛీకొట్టించుకున్నా బుద్ధిరాని పార్టీ ఇప్పుడు అధికారంలోకి ఎగబాకి నిస్సిగ్గుగా ఒక పెద్ద డ్రామాకు తెర లేపింది. ఈ ప్రహసనాన్ని జనం నిస్సందేహంగా తిప్పికొడతారు.

## ఈ నాయకులా.. భవిష్యత్ తరాలకు దిక్సూచి!




రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ నాయకుల తిట్ల వ్యవహారం బహుభాషా కోవిదులను తలపిస్తుంది. కొత్త తిట్లతో వెరైటీ వంటకాలు వడ్డిస్తున్నట్లున్న ఈ తతంగం రోజురోజుకూ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఏ నాయకుని నోట చూసినా తిట్ల దండకమే తాండవిస్తుంది. ప్రతిపక్షమా, స్వపక్షమా అని పక్కన పెడితే బూతు పురాణం మాత్రం బహిరంగ నగ్నసత్యంగా జడలు విదుల్చుతుంది.

### జూనియర్ అడ్వకేట్స్‌కి స్టైపెండ్ ఇవ్వాలి!

ఈ ప్రభావం ఎక్కడిదాకా వెళ్లిందంటే చిన్నారులు వేసుకునే సెటైర్ల నుండి, రచ్చబండ దగ్గర అవ్వలక్కల ముచ్చట్లలో కూడా ఈ వ్యాఖ్యలే మాట్లాడే అంతగా పెరిగి పోయింది. ఉదయం లేచింది మొదలు పడుకునే వరకు ఏదో ఒక సందర్భంలో ప్రతీ నోటి నుంచి రాజకీయ నాయకుల తిట్ల పురాణం జీవితంలో భాగస్వామ్యం అయిదంటే ఈ రాజకీయ బూతు రచ్చ భవిష్యత్ కాలంలో ప్రమాద ఘంటికలు మోగిస్తూ నగ్న ప్రదర్శన చేయడమూ తథ్యమన్న మాటలు వినిపిస్తున్నాయి.

### సరళ జీవితం.. ప్రబల రాజకీయం

### ప్రజాప్రతినిధుల మాటలేనా ఇవి?

నీచుడు, నికృష్ణుడు, పెండ పురుగు, ఏం పీకినవ్, నువ్వు పీకేదేంది అసలు మగాడివేనా? అయితే నిరూపించుకో చీక టి దొంగ, గజదొంగ, ఎన్ని ఫీట్లున్నవ్, చిల్లర దొంగ, చీకటి బతుకు, కిట్టీ ఆంటీ, చెప్పుతీసుకొని కొడతా, అంతర్రాష్ట్ర దొంగ, సంచులు మోసే దొంగ, చీకట్లో కాళ్లు పట్టేటోడు, హౌలా, లోఫర్, సన్నాసి, నీకేం నొచ్చింది, వాడి మన్నూ, మశానం, వానయ్య, వాని తాత, పెద్ద పోటుగాడా, ఫుట్ బాల్ ఆడుతా, ఎగరేసి తంతరు, లుచ్చా, లఫంగీ, గుడ్లు పీకుతా, గోటీలాడుతా, వాత పెడుతా, నీయయ్యనడుగు, వానయ్యనడుగు, బందిపోట్లు, దండుపాళ్యం ముఠా, బూట్లు నాకడం, గోడలు దూకడం, నడ్డివిరగ్గొడతం, సిగ్గుందా, శర ముందా, గుండెల్లో నిద్రపోతా, నిద్రపోనీయా, రప్పా రప్పా, తగ్గేదేలే అంటూ ప్రజాప్రతినిధుల నోటి నుంచి జాలువారే ఆణిముత్యాలు భవిష్యత్ తరాలకు, ప్రస్తుత పోకడకు అద్దం పడుతున్నాయి. సమాజ హితమన్నది వీరి వ్యాఖ్యల్లో లేకపోవడమే కాదు.. రాజకీయం కోసం, అధికారం కోసం, పదవుల కోసం టార్గెటెడ్ మాటలు సమాజంలో తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. పదవుల కోసం వ్యక్తిత్వ హననంతో పాటు సమాజ గౌరవ ప్రతిష్టలకు తీవ్ర భంగం కలిగే పరిస్థితి ఎవరు కలిగిస్తున్నారన్న చర్చ క్షేత్రస్థాయిలో నడుస్తున్నది.

పీఎం కిసాన్ సాయాన్ని పెంచాలి!

శాశ్వత శత్రువులు, మిత్రులుంటారా?

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులుండరని.. ఎవరు ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎలాగైనా కలుసుకునే అవకాశమున్నదన్నదనేది జగమెరిగిన సత్యం. అధికారం కోసం పార్టీలు మారిన ఘన చరిత్ర కలిగిన ఘనాపాఠీలున్న తెలుగు రాష్ట్రాల్లో పార్టీలో మొదటినుంచి ఉన్నవారెవరూ, అధికారం వచ్చాక కొత్తగా అధికార పార్టీలో చేరినవారెవ్వరూ అన్న విషయం తెలియనంతగా ఆ పార్టీల్లో కలిసి పోతున్నారు. గత దశాబ్ద కాలంగా ఈ జాడ్యం మరింత పెరిగి వటవృక్షంగా మారిన విషయం అందరికీ తెలిసిందే. సీఎంలు మొదలు మంత్రులు సహా గల్లీ నాయకుని వరకు బూతు పురాణం జలజలా జాలు వారుతోంది. లింగ భేదం లేదు. చిన్నా పెద్దా లేదు. ప్రజాస్వామ్యం మీద గౌరవం లేదు. శాసన వ్యవస్థల మీద అంతకన్నా లేదు. ఉన్నతాధికారులు, ప్రజలన్నా లెక్కలేదు. రాజకీయ కక్షలు, కార్పణ్యాలు తప్ప మరొకటి కనిపించడం లేదు. వీరేనా భవిష్యత్ తరాలకు దిక్సూచిలా ఉండేది అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది.

'నిప్పులవాగు' పుస్తకాన్ని పొంగులేటికి అందించిన అందెశ్రీ

ఇంత దిగజారుడు గతంలో లేదు..

గతంలో కొందరు సీఎంలను చూస్తే ఎంతో హుందాగా కనిపించేవారు.. మాటల్లో స్పష్టత, దిశానిర్దేశం, భవిష్యత్ సంకల్పం కనిపించేది. రాష్ట్రాల ప్రగతి, భరోసా మీదే దృష్టి ఉండేది. వీరికి వీరే బాస్‌లు అయినా ఎక్కడా ఇంతగా దిగజారి మాట్లాడిన దాఖలాలు లేవు. కానీ నేటి రాజ కీయాలు కలుషితం అయ్యాయి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కూడా ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఇక పార్టీ అధి నాయకుడి మెప్పు కోసం ఇష్టమొచ్చినట్టు ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ స్థానాల్లో ఉన్నవారు సైతం వ్యక్తిగత దూషణలు విప రీతంగా చేస్తున్నారు..


### వివాదాలేనా.. పరిష్కారాలున్నాయా?

రాజకీయ నాయకులు, పార్టీలు చేసే తిట్ల రాజకీయం నిజానికి వివాదాస్పద చర్యలుగానే పరిగణించాల్సి ఉంటుంది. రాష్ట్రాల ప్రజలు వీరి వ్యాఖ్యలను గమనిస్తుంటారని తరచూ ఈ తిట్ల విషయంలో ప్రజల్లో చర్చలు జరుగుతుంటాయని గమనించాలి. రెండు రాష్ట్రాల్లో తిట్ల రాజకీయం ఒక భాగమైంది. కొందరు ఈ తిట్లను వ్యతిరేకించవచ్చు మరికొందరు సమర్థించవచ్చు. కానీ అంతిమంగా ప్రజల్లో అభద్రతతో పాటు అనిశ్చిత ఏర్పడే అవకాశం లేకపోలేదు. ప్రజల్లో వస్తున్న మార్పును ఆహ్వానించాలి. రాజకీయ విలువలకు కట్టుబడి ఉండాలి. వాడుతున్న భాష, బాడీ లాంగ్వేజ్ ప్రజల్లో ఎంత ప్రభావం చూపుతున్నదో ఆలోచించాలి. తాను మాట్లాడే మాటలు సమాజానికి ప్రయోజనకరమా లేదా నష్టదాయకమా అనేది తెలుసుకోవాలి. ప్రజల మధ్య, వర్గాల మధ్య, తమ పార్టీల నాయకుల మధ్య విబేధాలు సృష్టి స్తున్నాయా లేదా అన్నది ఎప్పటికప్పుడు గ్రహించాలి.

### తిట్లు గెలిపించవు!

ప్రజలను, ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టేలా ప్రవర్తించి, ఆ వ్యాఖ్యలను అధికార పార్టీలపై ఆపాదించడం, మాటకు మాట, చేతకు చేత అంటూ కౌంటర్ వ్యాఖ్యలు తగ్గించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యంతో కూడిన పాలనను ప్రజలు హర్షిస్తారు. నాయకులు చేసే మంచి పనులను గౌరవిస్తారు. స్వాభిమానంతో బతికే ఏ వ్యక్తీ ఈ తిట్ల దండకాన్ని హర్షించడని, హుందాతనాన్ని మాత్రమే గౌరవిస్తారని తెలుసుకోవాలి. రాజకీయాల్లో వివాదాలు లేకుండా పరిష్కారం కోసం అన్వేషించే చర్యలు తీసుకోవాలి. అధికార పక్షంతో పాటు ప్రతిపక్షం తన పాత్రను నిజాయితీగా నిర్వర్తించాలి. నోటి దురుసు తగ్గించుకుని ఒదిగి ఉంటే భవిష్యత్ తరాలకు బాటలు వేయగలమని నిరూపించాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. తిట్ల దండకమూ ఆగుతుంది.

## జూనియర్ అడ్వకేట్స్‌కి స్టైపెండ్ ఇవ్వాలి!



లీగల్ ఎడ్యుకేషన్‌పై రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఇటీవల కాలంలో ఉత్సుకత చూపిస్తున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబిఏ, సీఏ వంటి ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు సైతం ఎల్ఎల్‌బి చేయడానికి ముందుకు వస్తున్నారు. లా సెట్ రాస్తున్న అభ్యర్థుల వివరాలను పరిశీలిస్తే ఎల్ఎల్‌బిపై పెరుగుతున్న క్రేజీ ఇట్టే అర్థమవు తుంది. ప్రతి సంవత్సరం కనీసం ఆరు నుంచి ఏడు వేల మంది లా గ్రాడ్యుయేట్స్ యూనివర్సిటీల నుంచి కొత్తగా పట్టా పుచ్చుకుంటున్నారు.

ఈ నాయకులా.. భవిష్యత్ తరాలకు దిక్సూచి!

వీరంతా తెలంగాణ బార్ కౌన్సిల్‌లో ఎన్రోల్‌మెంట్ చేసుకొని ప్రాక్టీస్ స్టార్ట్ చేస్తున్నారు. అయితే వృత్తిపై ఎంతో మక్కువతో ఎల్ఎల్‌బి పూర్తి చేసి ప్రాక్టీస్ ప్రారంభిస్తున్న జూనియర్ న్యాయవాదులకు అసలు సమస్యలు అప్పుడే మొదలవుతున్నాయి.. కేసుల ఫైలింగ్, ఆర్గ్యుమెంట్స్ తదితర లీగల్ ఇష్యూస్‌పై అవగాహన కోసం సీనియర్ అడ్వకేట్స్ దగ్గర అనివార్యంగా జాయిన్ అవుతున్న జూనియర్లు ఎలాంటి వేతనం లేకుండానే పని చేస్తున్నారు.

సరళ జీవితం.. ప్రబల రాజకీయం

శాలరీ ఇవ్వని సీనియర్లు..

ఇబ్బడి ముబ్బడి కేసులతో ఫీజుల రూపేణా నెలకు లక్షల రూపాయలు సంపాదించే సీనియర్ అడ్వకేట్స్ సైతం ఏళ్ల తరబడి తమ దగ్గర పనిచేస్తున్న జూనియర్లకు రోజువారీ పెట్రోల్ ఖర్చుల మేరకైనా డబ్బులు ఇవ్వడం లేదు. హైదరాబాద్‌లో మాత్రం మెజారిటీ సీనియర్ అడ్వకేట్స్ జూనియర్లకు వేతనాలు ఇస్తున్నారు. వారి పని తీరుని బట్టి నెలకు ఇరవై వేల నుంచి లక్ష రూపాయలకు పైగా శాలరీ చెల్లిస్తున్నారు. కానీ, జిల్లా ఇతర కోర్టుల్లో మాత్రం జూనియర్లకు శాలరీ ఇచ్చే సీనియర్లను వేళ్ల మీద లెక్కించవచ్చు. దీంతో ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశిస్తున్న జూనియర్ అడ్వకేట్స్ నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రోజువారీ ఖర్చుల కోసం, కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు పదుల వయస్సు దాటినా పైసా సంపాదన లేకపోవడంతో చాలామంది జూనియర్ అడ్వకేట్స్ పెళ్లి చేసుకోవడానికి సైతం ఇష్టపడడం లేదు.. న్యాయవాద వృత్తితో ఆర్థికంగా నిలదొక్కుకోలేక, మరో వృత్తి, ఉద్యోగాన్ని చూసుకోలేక యువ న్యాయవాదులు దినమొక గండంగా బతుకీడుస్తున్నారు.

పీఎం కిసాన్ సాయాన్ని పెంచాలి!

ఇతర రాష్ట్రాల్లో ఇలా..

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ఆదాయమూ లేని జూనియర్ అడ్వకేట్లకు నిర్ణీత మొత్తంలో నెలవారీగా స్టైపెండ్ ఇస్తున్నాయి. కేరళలో యంగ్ లాయర్స్ స్కీం పేరుతో నెలకు జూనియర్ అడ్వకేట్స్‌కి మూడు వేల రూపాయలు స్టైపెండ్ చెల్లిస్తున్నారు. కర్ణాటకలో ఎస్సీ, ఎస్టీ కేటగిరీ జూనియర్ అడ్వకేట్లకు నెలకు ఐదు వేల రూపాయలు స్టైపెండ్ ఇస్తున్నారు. పక్కనున్న ఆంధ్ర ప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం వైఎస్ఆర్ లా నేస్తం స్కీం అమల్లోకి తెచ్చి జూనియర్ అడ్వకేట్స్‌కి నెలకు రూ.3000 స్టైపెండ్ చెల్లించింది. చంద్రబాబు సర్కారు కొలువు దీరిన తర్వాత పథకం పేరు న్యాయ మిత్ర స్కీంగా మార్చి స్టైపెండ్ మొత్తాన్ని రూ.5000లకు పెంచారు. తమిళనాడు, పుదుచ్చేరి మెట్రో సిటీల్లో నెలకు ఇరవై వేలు, ఇతర చోట్లా పదిహేను వేల రూపాయలు జూనియర్ అడ్వ కేట్స్‌కి శాలరీ చెల్లించాలని సీనియర్స్‌ని ఆదేశిస్తూ మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సదరు ఉత్తర్వుల అమలుతో అక్కడి జూనియర్స్‌కి ఆర్థిక ఇబ్బందులు తొలగి పోయాయి. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, జార?ండ్ తదితర రాష్ట్రాలు సైతం త్వరలో జూనియర్ న్యాయవాదులకు స్టైపెండ్ సహా సంక్షేమ పథకాలు అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయి.

'నిప్పులవాగు' పుస్తకాన్ని పొంగులేటికి అందించిన అందెశ్రీ

సీఎం చొరవ చూపాలి..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూనియర్ న్యాయ వాదులకు స్టైపెండ్ చెల్లించే విషయాన్ని సానుభూతితో పరి శీలించాలి. నెలకు పదివేల రూపాయల చొప్పున పదేళ్ల పాటు స్టైపెండ్ ఇవ్వాలి. దీని వలన రాష్ట్రంపై పెద్దగా ఆర్థిక భారం కూడా పడదు. నెలకు పది నుంచి పదిహేను కోట్ల రూపాయలు ఈ పథకానికి కేటాయిస్తే సరిపోతుంది. 3.05 లక్షల కోట్ల రూపాయల వార్షిక ఆదాయం ఉన్న రాష్ట్రానికి ఏటా సుమారు 150 కోట్ల రూపాయలు కేటాయించడం పెద్ద ఇబ్బందేమీ కాదు. అదీ కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో నూతనంగా న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించి రెగ్యులర్ ప్రాక్టీస్ చేసే వారికి నెలకు రూ.5000 స్టైపెండ్ చెల్లిస్తామని హామీ కూడా ఇచ్చింది. ఇప్పుడా హామీని నిలబెట్టుకోవాల్సి ఉంది. ఈ విషయంలో రేవంత్ రెడ్డి సత్వరం సానుకూలంగా స్పందించాలి. జూనియర్ అడ్వకేట్స్‌కి చేయూత నివ్వాలి. వారికి స్టైపెండ్ మంజూరు చేసి ఆదుకోవాలి.

# గ్రామీణ ప్రాంతాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 3సెంట్ల ఇళ్ల స్థలం ఇస్తాం

ఇళ్ల పట్టాల పంపిణీకి, ఇళ్ల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయండి

హౌసింగ్, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

క్యాంప్ కార్యాలయంలో ఆర్డీఓ, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ అధికారులతో సమావేశం

గత ప్రభుత్వంలో లాగా తప్పిదాలు జరగకూడదన్న ఎమ్మెల్యే సునీత



అనంతపురం : ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణాల్లో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిటాల శ్రీరామ్, ఆర్డీఓ కేశవనాయుడు, హౌసింగ్ పీడీ, డీఈ, ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల ఎంపీడీఓలతో, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు వచ్చింది.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం వంటి వాటిపై ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే గురించి కూడా తెలుసుకున్నారు. 2021 నుంచి 2024 వరకు మంజూరైన ఇళ్లలో ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి.. ప్రస్తుతం నిర్మాణ దశలో ఏవైనా ఉన్నాయా, అసలు ఇళ్ల పట్టాలు తీసుకుని పొజిషన్ లో లేని వారి వివరాలు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినా స్వాధీనంలో లేని వాటిని తిరిగి తీసుకోవాలన్నారు. అసలు కొంత మందికి ఎక్కడ పట్టాలు ఇచ్చారో కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి వివరాలను సేకరించాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన జీఓ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి3సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నాయి.. లేదా ప్రైవేటు స్థలాల్లో తీసుకునేందుకు ఎక్కడ వీలుందన్నది పరిశీలించాలన్నారు. ఇళ్లు లేని ప్రతి ఒక్కరి వివరాలు తెలుసుకుని.. వారికి పట్టాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వంలోగా వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండకుండా రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ శ్రీమతి రాయపాటి శైలజ...



అనంతపురం, :అనంతపురం ప్రధాన కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న పలు విభాగాలను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ శ్రీమతి రాయపాటి శైలజ బుధవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డులను సందర్శించి బాధిత రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే మెటర్నటీ వార్డ్, సఖి వన్ స్టాప్ కేంద్రాలను తనిఖీ చేసి వారి పనితీరు గురించి వైద్య అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రజల ఆరోగ్యం సంక్షేమమేప్రధానంగా డాక్టర్లు ఇతర వైద్య ఉద్యోగ, సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో లైంగిక వేధింపుల నివారణ కమిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ కుఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఆత్మరాం కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఏవో మల్లికార్జున రెడ్డి, పలువురు వైద్యులు, జిల్లా సి డబ్ల్యూ సి చైర్మన్ మేడా రామలక్ష్మి, డాక్టర్ శంషాద్ బేగం, ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పేద కుటుంబాలకు

# అన్ని విధాలుగా అండగా ఉంటాం

అధైర్య పడవద్దు.

జానకంపల్లి లో పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.



బుక్కపట్నం :కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం జానకం పల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దెయ్యాల పోతప్ప కుటుంబాన్ని పరామర్శించారు. భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శోకసంద్రంలో ఉన్న మృతుడు పోతప్ప సతీమణి గంగమ్మ ను వారు ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అందజేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో కాలు దెబ్బతిన్న కొంగటి పెద్దన్న ను పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు అంతేకాకుండా ఇటీవల మృతి చెందిన వెంకట్రాంరెడ్డి వద్దే దాసన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాలను పరామర్శించి వారికి మేమున్నామని మీ వెంట అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల కన్వీనర్ మల్లి రెడ్డి టిడిపి నాయకులు గంగాధర్ ,జానకాంపల్లి టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,మురళి, స్థానిక టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్టార్టప్‌ల ప్రారంభానికి అవసరమైన హామీలు,

స్టార్టప్‌ల సామర్థ్యాన్ని పెంచేందుకు కొన్ని రాష్ట్రాలు అనుసరిస్తున్న మేలైన పద్ధతులను నీతి ఆయోగ్ ఇటీవలి నివేదికలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న టీజీ-ఐపాస్ విధానాన్ని ప్రత్యేకంగా పేర్కొంది. అనుమతులు 15 రోజుల్లో అందించడంతోపాటు అనవసర ఆలస్యాన్ని నివారించేందుకు ఈ విధానం వీలు కల్పిస్తోంది. ఇలాంటి అండదండలు అన్నిచోట్లా అందితేనే స్టార్టప్‌ల ప్రగతి సాధ్యపడుతుంది. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు నీతి ఆయోగ్ మే నెలలో రెండు సమగ్ర నివేదికలు విడుదల చేసింది. మొదటి నివేదిక స్టార్టప్‌ల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు కావాల్సిన వ్యూహాత్మక ప్రణాళికను విపులీకరించింది. రెండోది స్టార్టప్‌ల విధానాలు నిర్లక్ష్యం చేసిన మధ్యమ స్థాయి వ్యాపార సంస్థల అభివృద్ధికి ఆరు సూచనలు చేసింది. 'మధ్యమ స్థాయి వాణిజ్య సంస్థల కోసం విధాన రూపకల్పన' శీర్షికతో రూపొందించిన నీతి ఆయోగ్ నివేదిక స్టార్టప్‌లలో నెలకొన్న అసమతౌల్యాన్ని బహిర్గతం చేసింది.

# మాదకద్రవ్యాల నిరోధానికి చర్యలు

అక్రమ డ్రగ్స్ వాడకం, రవాణాపై సమాచారం

అందించేందుకు ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్: 1972.

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి- : మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా నిరోధంపై జిల్లా ఎస్పీ రత్న, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు జిల్లాలో పటిష్టమైన నిఘా చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లు ను లక్ష్యంగా చేసుకొని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మాదకద్రవ్యాల విక్రయాలను జరిగే చోట గట్టి నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం ఈగల్ అనే సంస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. గంజాయి నేరస్తులపై యాక్ట్ 1988 క్రింద డిటెన్షన్ చేయబడుతుందని అన్నారు. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ చేసి జప్తు చేయాలని అన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఎటువంటి పొగాకు ఉత్పత్తులను అమ్మ రాదని, అలా అమ్మిన ఎడల యాక్టు కింద చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి విద్యా సంస్థలలో ఈగల్ క్లబ్స్ త్వరగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, జిల్లా ఒకేషనల్ ఆఫీసర్ లను ఆదేశించారు. రైళ్లలోనూ నిరంతరం జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్, లోకల్ పోలీస్, ఈగల్ సెల్ సభ్యులు జాయింట్ ఆపరేషన్స్ చేయడం ద్వారా ప్రజలకు భద్రతపై హామీ ఇచ్చారు. జిల్లాలో ఈగల్ సెల్ సభ్యులు చురుకుగా ఉన్నారని ప్రజలలో డ్రగ్స్ జోలికి వెళ్లకుండా చేయాలని, డ్రగ్స్ మహమ్మారి బారినపడి జీవితం నాశనం చేసుకోకూడదని అన్నారు. ప్రభుత్వం " డ్రగ్స్ వద్దు బ్రో" అని నినాదం ఇచ్చిందన్నారు. అక్రమ డ్రగ్స్ వాడకం, రవాణాపై సమాచారం కోసం ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్: 1972 ఉందని సమాచారం తెలుపాలని, తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ నందు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎన్ ఆర్ ఎక్స్ టాబ్లెట్స్ విక్రయించరాదని అన్నారు. పట్టణానికి దూరంలో పాడుబడిన భవనాలను గుర్తించి నిఘా ఉంచాలని అన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఈగల్ టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిరోధం, వాడకంపై ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్ నందు డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. స్కూల్, కాలేజీ, హాస్టల్స్ మరియు దాబాలలో, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో బోర్డులు... మత్తు పదార్థాల నివారించే పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,ధర్మవరం ఆర్డిఓ మహేష్, జిల్లా పంచాయతీ అధికారి సమత, ఐ సి డి ఎస్ పి డి శ్రీదేవి, పోలీస్ అధికారులు, జిల్లా ఈగల్ సెల్ ఆర్ఎస్ఐ శ్రీహరి అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు, ఆడపిల్లల భద్రత ప్రధాన లక్ష్యం....

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్

డాక్టర్ శ్రీమతి రాయపాటి శైలజ...



అనంతపురం, :రాష్ట్రంలోని మహిళలు, ఆడపిల్లల భద్రత మహిళా కమిషన్ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ శ్రీమతి రాయపాటి శైలజ తెలిపారు. బుధవారం అనంతపురంలోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాలలో జిల్లా మహిళా శిశు ,సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల సంక్షేమం, భద్రత మరియు సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. శ్రీమతి రాయపాటి శైలజ పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి, సదస్సులో భాగంగా మహిళా భద్రత పై ఏర్పాటుచేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై సంతకం చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళల హక్కులు కాపాడడానికి, మహిళల రక్షణ సంక్షేమానికి మహిళలపై వివిధ రకాల హింస, దారుణాలను నివారించడానికి ప్రభుత్వం ద్వారా మహిళా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి మహిళల చట్టాలపై సంపూర్ణ అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలు ,కళాశాలలోని విద్యార్థినీలు కూడా ఇప్పటినుండే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక చట్టాలతో పాటు మహిళల రక్షణ,భద్రత మరియు సాధికారతలపై చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ఎక్కడైనా ఏదైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని ముందస్తుగా నివారించడానికి చర్యలు తీసుకోవడం ప్రధానమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళా భద్రతకు కట్టుబడి ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో బాల్య వివాహాలు , గృహహింస, మహిళ ఉద్యోగుల వేధింపులు, మైనర్ బాలికలపై వేధింపులు తదితర ఫిర్యాదులు వస్తున్నందున క్షేత్రస్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటన్నింటిని నివారించడానికి కమిషన్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలేజీలో చదువుతున్న అమ్మాయిలు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. యువతులు ఎక్కువగా మోసపూరిత మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ప్రభావితులై సమస్యలను తెచ్చుకోవద్దని సూచించారు. తమ భవిష్యత్తును నష్టపోకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుటకు కృషి చేయాలని తెలిపారు. బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఎవరైనా వెంటబడి వేధిస్తే భయపడకుండా హెల్ప్ లైన్ నెంబర్లకు ధైర్యంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వన్ స్టాప్ సెంటర్ , పోష్ యాక్ట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జరిగిన విషయాలను తల్లిదండ్రులకు , సదస్సుకు హాజరు కాని సహచర విద్యార్థినిలకు తెలియజేయాలని చైర్పర్సన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు సంబంధించి చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మహిళలు పిల్లలు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా కమిషన్ జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన కార్యక్రమాల స్టాల్ ను సందర్శించారు. అలాగే గృహహింస చట్టంపై రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరంచైర్ పర్సన్ మీడియాతో మాట్లాడుతూ...- మహిళల రక్షణ, భద్రత, సాధికారతపై క్షేత్రస్థాయిలో అన్ని జిల్లాల్లో మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా తిరిగి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమ, అభివృద్ధి, భద్రత కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. సినిమాల ప్రభావం కూడా నేటి యువతపై అమ్మాయిలపై ఎంతగానో ఉందని ఆ ప్రభావాన్ని దూరం చేయాలని సంకల్పంతో ఇలాంటి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరి ముఖ్యంగా ఫేస్ బుక్, ట్విట్టర్ సోషల్ మీడియా వేదికగా పరిచయాల ద్వారా పలువురు మోసపో తున్నందున అలాంటి మహిళలు అప్రమత్తంగా ఉండాలని వారిని చైతన్య పరిచే విధంగా మహిళా చట్టాల పై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టేలా ఆదేశించినట్లు తెలిపారు. అలాగే పలు అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్మాయిలు విద్యపై దృష్టి పెట్టాలని, పెద్దల సూచనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకొని తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవద్దని సూచించారు. గృహ హింస అనేది ఒక సామాజిక రుగ్మత అని అన్నారు. చదువుకున్న వారు కూడా గృహ హింసకు పాల్పడడం దురదృష్టకరం విచారకరమైన అంశమని అన్నారు. దీనిపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి చట్ట నిబంధనల మేరకు చర్యలు పటిష్టంగా చేపడతామన్నారు.- ఉద్యోగులు పని చేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ ప్రాంతాల్లో, పాఠశాల, కళాశాలలలో అంతర్గత సెక్సువల్ హెరాస్మెంట్ ప్రివెన్షన్ కమిటీలు ఏర్పాటు కావాలని,సదరు అంశాలపై సంబంధిత అధికారులు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అమ్మాయిలు, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా ముందుగా నిరోధించేందుకు మహిళా కమిషన్ ద్వారా ప్రభుత్వ సహకారంతో పలు కార్యక్రమాలతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శక్తి యాప్ ను ప్రతి అమ్మాయి, మహిళ వారి మొబైల్ నందు తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో శక్తి యాప్ మహిళలకు గొప్ప ఆపన్న హస్తంగా సహకరిస్తుందని తెలిపారు. సమాజంలో ఆడ, మగ అనే తేడా లేకుండా పరస్పరం గౌరవించుకోవాలని తెలిపారు. జీవించే హక్కు ఆడ మగ వారికి ఇద్దరికీ సమానంగా ఉంటుందని భావించాలన్నారు. అనంతరం పలువురు మహిళల నుండి వివిధ సమస్యలతో కూడిన అర్జీలను మహిళాకమిషన్ చైర్ పర్సన్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు,జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నాగమణి, డి ఎం హెచ్ ఓ డా. ఈ.బి.దేవి , మాజీ నగర మేయర్ స్వరూప, దిశా పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు ,నోడల్ అధికారి వనజాక్షి, సిడిపివోలు శ్రీదేవి అనురాధ , భారతి, డివిసి ఉమా నర్మద , మానవ హక్కుల సంఘం ప్రతినిధి మధుసూదన్ శర్మ తాసిల్దార్ హరిప్రసాద్ , పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐతో బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

త్వరలో యాప్ రూపొందించనున్నట్లు వెల్లడి

పీ-4 మోడల్ తో హాస్టళ్ల దత్తత

వచ్చే నెల 5లోగా హాస్టళ్లలో అడ్మిషన్లు ముగించాలి..

ఆగస్టు 30లోగా మరమ్మతులు, మరుగుదొడ్లు నిర్మించాలి...

అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు

హాస్టళ్లలో రాత్రి బస చేయాల్సిందే

డీబీసీడబ్ల్యూఈవో, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఈడీల

సమావేశంతో మంత్రి సవిత




విజయవాడ :ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు(ఫేషియల్ రికగ్నైషన్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ - ఎఫ్ఆర్ఎస్) ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశించిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### హాస్టళ్లలో రాత్రి బస చేయాల్సిందే...

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### వచ్చే నెల 30లోగా పనులు పూర్తి చేయాలి...

రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులు ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్ని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

### ఏఐతో హాస్టళ్ల పర్యవేక్షణ

బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెంచేలా ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వినియోగించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### పీ-4తో హాస్టళ్ల దత్తత...

సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి, బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని మంత్రి సవిత సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని డీబీసీడబ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను మంత్రి సవిత ఆదేశించారు.

### ఆధునిక పరికరాలతో 'ఆదరణ'

కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాల అందజేసి, వారి పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత తెలిపారు. లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రూ.1000 కోట్లు మంజూరు చేసిందన్నారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు శిక్షణ విజయవంతం కావడంపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు మిషన్లు అందజేయబోతున్నామన్నారు. కేవలం కుట్టు మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, 26 జిల్లాలకు చెందిన డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్లు, బీసీ కార్పొరేషన్ ఈడీలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో డయేరియాతో ఇద్దరు మృతి...




కామారెడ్డి,:కామారెడ్డి జిల్లాలో డయేరియా కలకలం రేగింది. సంబంధిత శాఖ అధికారులు ఏమో కానీ వానాకాలం వచ్చిందంటే అధికారులు అప్రమత్తం అవ్వాల్సిందిపోయి ఇంకా మొద్దు నిద్రలేనే ఉన్నారు. వారు విధులు సరిగ్గా నిర్వహిస్తే ఎలాంటి రోగాలు రావని జిల్లా వాసులంతా గగ్గోలు పెడుతున్నారు. ఇక మారుమూల ప్రాంతాల విషయానికి వస్తే చాలా ఘోరం. ఏదైనా సమస్య వస్తే వారు వాహనంలో మండలం కానీ, జిల్లా కేంద్రానికి వచ్చేసరికి ప్రజల ఆరోగ్య పరిస్థితి ఇంకా క్షీణించే ప్రమాదం చోటు చేసుకుంటుంది. అలాంటిది అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం, విధులను అలసటగా, సక్రమంగా నిర్వహించకపోవడం ఆరోగ్య శాఖకే చెందుతుంది. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం దేనికలాన్ గ్రామంలో డయేరియా విస్తరిస్తూ ప్రజల్లో భయాందోళన కలిగిస్తుంది. గ్రామానికి చెందిన చిన్న భూమయ్య, మెట్టు స్వామి వాంతులు, విరోచనాలతో ఇద్దరు మృతి చెందారు. కలుషిత నీరు త్రాగడమే దీనికి కారణమని గ్రామస్తులు బహిరంగంగా చెబుతున్నారు. మరో 15 మంది గ్రామంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చాలా లేటుగా మేల్కొన్న జిల్లా వైద్య శాఖ అధికారులు పరిస్థితిని గమనించి, గ్రామంలో పర్యటించి, వైద్యం పరిశుభ్రత పై చర్యలు చేపట్టే విధానాన్ని ఆలోచిస్తున్నారు. ఒకరి ప్రాణం పోతే కానీ ఆరోగ్యశాఖ మేలుకోదా?.. వేలల్లో, లక్షల్లో జీతాలు తీసుకుంటూ ప్రజలకు ఇలాంటి విధులు నిర్వహిస్తే ఎలా ?. మొద్దు నిద్రలో ఉన్న అధికారులపై జిల్లా కలెక్టర్ ఏ చర్యలు తీసుకుంటారో ?.. జిల్లా అంతట అప్రమత్తమై ప్రాణాలు కాపాడుతారో ?.. లేదో ?..

# సేద్యానికి క్వాంటం చేవ!




వ్యవసాయ రంగంలో దేశంలో అత్యంత పురోగమన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. అయితే వాతావరణ అనిశ్చితి, నేల క్షీణత, నీటి కొరత, మార్కెట్ ఒడుదొడుకులు, పంట నష్టాలు రాష్ట్ర సాగు రంగాన్ని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఈ క్రమంలో రేపటి సాంకేతికతగా ఆవిర్భవిస్తున్న క్వాంటం కంప్యూటింగ్‌ను వినియోగించడం ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు. ప్రపంచవ్యాప్తంగా రవాణా, వాతావరణ నమూనాలు, ఔషధ రంగాల్లో క్వాంటం సాంకేతికతను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. సాగు రంగంలో కూడా ఇది కీలకమైన ఆవిష్కరణలకు దారితీస్తోంది. క్వాంటం పరిజ్ఞానం అనేది ఒక సమస్యకు ఒకే ఒక పరిష్కారాన్ని పరిశీలించకుండా, సాధ్యమైనన్ని పరిష్కారాలను ఒకేసారి విశ్లేషిస్తుంది. వ్యవసాయంలో నేల పరిస్థితి, వాతావరణ నమూనాలు, తెగుళ్ల ప్రవర్తన, మార్కెట్ శక్తుల వంటి అంశాలన్నీ ఒకదానితో ఒకటి సంక్లిష్టంగా అనుసంధానమై ఉంటాయి. క్వాంటం కంప్యూటర్లు వీటన్నింటినీ ఒకేసారి విశ్లేషించగలవు. ఒక పంట సీజన్‌ను సమగ్రంగా విశ్లేషించి విభిన్న రకాల పనులను అత్యంత నిక్కచ్చిగా పూర్తి చేయగలవు. ఏపీలో సాగు భూమికి సంబంధించి తీరప్రాంత జిల్లాలు తుపాన్లకు గురవుతుంటాయి. రాయలసీమ ప్రాంతం తరచూ కరవులను ఎదుర్కొంటోంది. పాడేరు, అరకు వంటి గిరిజన ప్రాంతాలు సేంద్రియ వ్యవసాయాన్ని అనుసరిస్తున్నాయి. కృష్ణా, గుంటూరు జిల్లాలు అధిక విలువైన పంటలకు కేంద్రాలుగా విలసిల్లుతున్నాయి. ఈ వైవిధ్యం ఏపీని క్వాంటం ఆధారిత పరిష్కారాలకు అనువైన పరీక్షా క్షేత్రంగా మార్చుతోంది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న రియల్-టైమ్ సేకరణ వ్యవస్థలు, ఈ-క్రాప్ రిజిస్ట్రేషన్, రైతు సేవా కేంద్రాల వంటి డిజిటల్ వ్యవస్థలూ ఇందుకు బలమైన పునాదిని అందిస్తున్నాయి. వ్యవసాయ వర్సిటీ, ఐఐటీ, ట్రిపుల్‌ఐటీ, శ్రీసిటీ, నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ వంటి సంస్థల తోడ్పాటూ దక్కుతుంది.

### విభిన్న ఉపయోగాలు

అనంతపురం, శ్రీకాకుళం వంటి జిల్లాల్లో వర్షాభావం రైతులకు పెద్ద సవాలు. క్వాంటం ఆధారిత నమూనాలు స్థానిక వాతావరణం, నేలలో తేమ, పంటతీరును కొన్ని నెలల ముందుగానే విశ్లేషించగలవు. తద్వారా రైతులు సరైన పంటలను ఎంచుకునేలా, సరైన సమయంలో నాటడంతో పాటు కోతకు సిద్ధమయ్యేలా సాయపడతాయి. నేల రసాయన గుణాలను విశ్లేషించి, నీరూ పోషకాల సరైన మోతాదులను సూచిస్తాయి. దీనివల్ల సాగు వ్యయాలు తగ్గుతాయి. పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. దీర్ఘకాలంపాటు నేల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది. ఐవోటీ డేటా, ఉపగ్రహ చిత్రాలు, క్వాంటం ఆధారిత మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతికతలన్నీ కలిసి తెగుళ్లు, చీడపీడలకు సంబంధించిన సంకేతాలను ముందుగానే గుర్తిస్తాయి. దీనివల్ల మిరప, అరటి, ద్రాక్ష వంటి అధిక విలువైన పంటల విషయంలో సకాలంలో జోక్యం చేసుకుని దిగుబడిని కాపాడుకోవచ్చు. రవాణాలో ఆలస్యం, నిల్వ కష్టాలు, మార్కెట్‌తో అనుసంధానంలో లోపాల వల్ల పండ్లు, కూరగాయల సాగులో గణనీయమైన నష్టం సంభవిస్తోంది. క్వాంటం అల్గారిథమ్‌లు వేలకొద్దీ సరఫరా గొలుసు దృశ్యాలను రియల్-టైమ్‌లో విశ్లేషించి, అత్యంత సమర్థమైన మార్గాలను సూచించగలవు. మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకునే సామర్థ్యాన్నీ మెరుగు పరుస్తాయి. ఫలితంగా నష్టాలు తగ్గుతాయి.

### మెరుగైన సామర్థ్యాలు...

ఏపీ వ్యవసాయ రంగంలో క్వాంటం కంప్యూటింగ్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడానికి అగ్రిటెక్, ఫిన్‌టెక్ మిషన్‌లతో అనుసంధానించాలి. క్వాంటం ఆలోచనలు పరిశోధన పత్రాలకే పరిమితం కాకుండా యాప్‌లు, ఆర్థిక సాధనాలు, బీమా ఉత్పత్తులు, స్టార్టప్‌ల ఆవిష్కరణలలో భాగంగా మారాలి. ప్రస్తుతం ఏపీలో వినియోగంలో ఉన్న డ్రోన్‌లు, నేల పరీక్ష కిట్‌లు, ఏఐ ఆధారిత సలహాలు వంటి అగ్రిటెక్ సాధనాలకు క్వాంటం కంప్యూటింగ్ మెరుగైన సామర్థ్యాలను జోడిస్తుంది. రియల్-టైమ్‌లో వాతావరణం, నేల, మార్కెట్ డేటా ఆధారంగా ఒక నేలకు నిర్దిష్ట విత్తన రకాన్ని సిఫార్సు చేస్తుంది. తెగుళ్ల రాకను అంచనా వేస్తుంది. డిమాండ్ అంచనాలు, ధరల సిమ్యు లేషన్‌ల ఆధారంగా పంట కోత సమయాన్ని నిర్ణయించడంలో సహాయ పడుతుంది. పంట బీమా ప్రీమియంలనూ నిర్దిష్టంగా లెక్కించవచ్చు. గత దిగుబడులు, భవిష్యత్తు సమస్యలను పరిగణనలోకి తీసుకుని కిసాన్ క్రెడిట్ స్కోర్‌లను రూపొందించవచ్చు. మార్కెట్ ధరల అంచనా సాధనాల వల్ల పంటలను బలవంతంగా అమ్ముకునే అగత్యం రైతులకు తప్పుతుంది. ఇంజినీరింగ్ విద్యార్థులు, గ్రామీణ వ్యవసాయ ఔత్సాహికులు, క్వాంటం సాంకేతికత, వ్యవసాయ, ఆర్థిక రంగాల మేలుకలయికలో మేలైన ఆవిష్కరణలను సృష్టించే అవకాశం ఏర్పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు వ్యవసాయంలో క్వాంటం సాంకేతికతలను వినియోగిస్తున్నాయి. నెదర్లాండ్స్‌లోని వాగెనింగెన్ విశ్వవిద్యాలయం క్వాంటం ఆధారిత నేల, పశుసంవర్ధన సిమ్యులేషన్‌లపై కృషిచేస్తోంది. ఇజ్రాయెల్ నీటి కొరత, వ్యవసాయ ప్రణాళిక కోసం క్వాంటం అంచనా నమూనాలను ఉపయోగిస్తోంది. ఇలాంటివాటి నుంచి ఎంతో నేర్చుకోవచ్చు. స్టార్టప్‌ల సహకారంతో వాటిలో భాగస్వామ్యమూ పొందవచ్చు.

### స్పష్టమైన లక్ష్యంతో...

క్వాంటం కంప్యూటింగ్‌ను సాగు రంగంలో ఆచరణాత్మక సాధనంగా తీర్చిదిద్దడానికి వ్యవసాయం, ఐటీ, ప్రణాళిక శాఖలు సంయుక్తంగా స్పష్టమైన లక్ష్యంతో ప్రత్యేక మిషన్‌ను నెలకొల్పాలి. విత్తన గ్రాంట్లు, మౌలిక సదుపాయాలు, క్వాంటం ఆధారిత వ్యవసాయ సలహా వేదికలు, పంట రుణాలు, బీమా, పొలం నుంచి మార్కెట్‌కు క్వాంటం ఆధారిత రవాణా సాధనాలపై పనిచేసే స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. స్థానిక వాతావరణం, తెగుళ్ల తీరు, విత్తన చక్రాలపై రైతులకు తరతరాలుగా అపార అనుభవం, విజ్ఞానం ఉంటుంది. దీన్ని మరింత బలోపేతం చేయడానికి క్వాంటం కంప్యూటింగ్ తోడ్పడుతుంది. ఏఐ ఆధారిత తెగుళ్ల హెచ్చరికలను రైతుల సంప్రదాయ పంటల పరిజ్ఞానంతో అనుసంధానించడం ద్వారా వ్యవసాయ పునరుజ్జీవనం సాధ్యమవుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నా, వ్యవసాయ సాంకేతిక పరిణామంలో ఏపీకి మెరుగైన భవిష్యత్తును సృష్టించే అవకాశాన్ని అందించగలదు.

# చూసే కోణం...

తన టీమ్‌లోని ఉద్యోగులు పనిపట్ల నిరాసక్తంగా ఉండటం గమనించాడు ఓ కార్పొరేట్ సంస్థ మేనేజర్. అందరూ యువకులూ, మంచి జీతం అందుకుంటున్నవాళ్లే. ఏ అసంతృప్తి వారినలా ఉంచుతోందో ఆయనకు అర్థం కాలేదు. అందుకని ఒకరోజు వారితో పిచ్చాపాటీ మాట్లాడుతూ ఆఫీసులో బాధ్యతలు మీకు ఆసక్తి కలిగిస్తున్నాయా అని అడిగాడు. రోజూ ఒకే విధమైన పని చేయడంవల్ల కాస్త విసుగ్గా ఉంటోందని సమాధానమిచ్చారు వాళ్లు. అవునా.. అని ఊరుకున్నాడు మేనేజరు. తరవాత కొన్నాళ్లకు వాళ్లందరినీ నగరానికి దూరంగా తీసుకెళ్లాడాయన. అక్కడో నిర్మాణం జరుగుతోంది. మూడు పక్కలా గోడలు కడుతున్న ముగ్గురు కూలీల దగ్గరికి వెళ్లి, వాళ్లు చేస్తున్న పనేంటో, దానిపట్ల వారి అభిప్రాయం ఏంటో కనుక్కుందామన్నాడు మేనేజరు. అలాగే వెళ్లి ఏం చేస్తున్నావని అడిగారు. మొదటి కూలీ వాళ్లు అడిగిన ప్రశ్నలకు తల కూడా తిప్పకుండా 'కనిపించడం లేదూ.. గోడ కడుతున్నాను' అన్నాడు అనాసక్తంగా. రెండో కూలీ 'ఏముందయ్యా. ఇల్లు గడవాలంటే ఏదో ఒక పని చేయాలి. ఈ పని దొరికింది' అని చెప్పి మళ్లీ పనిలో పడ్డాడు. చివరగా మూడో కూలీ దగ్గరికి వెళ్లారు. అతడు చాలా చురుగ్గా ఉత్సాహంగా కనిపించాడు. యాంత్రికంగా కాకుండా ఎంతో ప్రేమతో చేస్తున్నట్లు తెలుస్తోంది అతడి పనితీరు. వీళ్లడిగిన ప్రశ్నకు తడుముకోకుండా 'అయ్యా.. నేను కడుతున్న ఈ గోడ బడిది. భవనం పూర్తయ్యాక ఇక్కడ పిల్లలు చదువుకుంటారు' అన్నాడు. కష్టమైన పనిచేస్తూ ఇంత సంతోషంగా ఎలా ఉన్నావూ అనడిగితే- 'నేనెట్లాగూ చదువుకోలేకపోయాను.

# మంత్రి పయ్యావుల కేశవ్.. అనుకున్నది సాధించి చూపారు..

హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను అనుకున్న వంద రోజుల్లోనే పూర్తి చేస్తామని చెప్పి..

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి

వెడల్పు పనుల పూర్తితో 1,450 క్యూసెక్కుల నుంచి 3,400 క్యూసెక్కులకు పెరగనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ నీటి ప్రవాహం సామర్థ్యం

జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులు పూర్తి

ఫలించిన మంత్రి పయ్యావుల కేశవ్ కృషి

ఉరవకొండ నియోజకవర్గంలోని రాగులపాడు లిఫ్ట్ కు చేరుకున్న కృష్ణా జలాలు..

అక్కడి నుంచి నేడు ఉదయం జలాలు విడుదల

మూడు పంపుల ద్వారా 850 క్యూసెక్కుల నీరు విడుదల

కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చిన హెచ్ఎన్ఎస్ఎస్ రైతులు, నాయకులు, అధికారులు..

అనంతపురం,: రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అనుకున్నది సాధించి చూపించారు. తాము అధికారంలోకి వస్తే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను చేపడతామని మాట ఇచ్చి.. చెప్పినట్టుగానే అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కాలువ వెడల్పు పనులను మొదలుపెట్టించారు. ఆ తర్వాత పనులను ఈ సీజన్లోనే ఎన్నడూలేని విధంగా కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేస్తామని చెప్పి.. ఇరిగేషన్, రెవెన్యూ, ఏపిఎస్ఈబి, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ వాయువేగంతో పనులు పూర్తి చేసేలా మంత్రి పయ్యావుల కేశవ్ అనునిత్యం దృష్టి సారించారు. ఇప్పటికే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి.



ఈ సీజన్లో కాలువలో నీరు ప్రవహించే సమయానికల్లా మేజర్ పనులను పూర్తి చేయడంతో నీరుపారేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పోయింది. ఈ సీజన్లోనే కాలువలో 3,450 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించగా, అందుకు అనుగుణంగా హెచ్ఎన్ఎస్-ఎస్ అధికారులు కూడా కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని వేగవంతంగా వెడల్పు పనులను పూర్తి చేశారు. గతంలో హెచ్ఎన్ఎస్-ఎస్ కాలువలో 1,300 నుంచి 1,400 క్యూసెక్కుల వరకు నీరు ప్రవహిస్తుండగా, వెడల్పు పనులు పూర్తి కావడంతో 3,200 నుంచి 3,450 క్యూసెక్కుల నీరు కాలువలో ప్రవహించే అవకాశం ఉందని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్ తెలిపారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను కేవలం వంద రోజుల్లోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుని, జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులు పూర్తి పనులను పూర్తి చేయడం జరిగిందని ఎస్ఈ తెలిపారు. వీటితోపాటు తూములు ద్వారా చెరువులకు నీరు ఇవ్వడానికి కూడా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈనెల 17వతేదీన నంద్యాల జిల్లా మాల్యాల పంపుహౌస్ వద్ద కృష్ణా నీటి ఎత్తిపోతలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా నీరు అనంతపురం జిల్లా సరిహద్దుల్లోకి మంగళవారం చేరగా, అదేరోజు సాయంత్రం ఉరవకొండ నియోజకవర్గంలోని ఛాయపురం గ్రామం వద్ద నీరు నియోజకవర్గంలోకి ప్రవేశించడం జరిగింది. వజ్రకరూరు మండలంలోని ఛాయాపురం గ్రామం వద్దనున్న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువలో వెడల్పు పనులను ఈ ఏడాది మే 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పరిశీలించి ఈ సీజన్లోనే వంద రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించి పనులపై నిత్యం తాను ఎక్కడ ఉన్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులపై సమీక్ష నిర్వహిస్తూ నీరు వచ్చేలోపే పనులు పూర్తి చేయాలని చెబుతూ అధికారులతో, సంబంధిత కాంట్రాక్టర్లతో పనులు చేయించారు. జూలై నెలలోనే వర్షాలు వచ్చే సమయానికల్లా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను పూర్తి చేయడంపై అధికారులు కూడా దృష్టి సారించి జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయించారు. దీంతో కాలువలో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా పోయాయి. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పిన మాట నిలబెట్టుకున్నారని ఉరవకొండ నియోజకవర్గ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బుధవారం రోజు వజ్రకరూరు మండలం రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి మూడు మోటార్ల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, నాయకులు స్విచ్ ఆన్ చేసి 850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడినుంచి ఉరవకొండ నియోజకవర్గం ద్వారా జీడిపల్లి జలాశయానికి చేరుకోనున్నాయి. జీడిపల్లి జలాశయం వద్ద 216.300 కిలోమీటర్ వద్ద ఇన్ఫాల్ రెగ్యులేటర్ వద్ద గురువారం నీటికి జలహారతి నిర్వహించడం జరుగుతుందని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ తెలిపారు.



# మీ సొంత మండలంలో ఏడాదిలోనే 12కోట్లతో రోడ్లు వేశాం

గత ఐదేళ్లలో మీ మండలంలో

నువ్వు ఎన్నిరోడ్లు వేశావో చెప్పాలి

ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్

ఆత్మకూరులో సుపరిపాలన తొలి అడుగు

కార్యక్రమానికి అనూహ్య స్పందన

సీసీరోడ్లు ప్రారంభం, మహిళా సంఘాలకు 2కోట్ల రుణాలు, సబ్సిడీపై కందులు పంపిణీ చేసిన సునీత

6మందికి 15.20లక్షల విలువైన

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పూలహారాలు, బొకేల స్థానంలో నోట్ పుస్తకాలు

రాప్తాడు : మీ సొంత మండలంలోనే ఒక్క ఏడాదిలోనే 12కోట్ల రూపాయలతో వివిధ పథకాల కింద రోడ్లు వేశామని.. గత ఐదేళ్లలో నువ్వు ఎన్ని రోడ్లు వేశావో సమాధానం చెప్పాలని.. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ విసిరారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే సునీత నిర్వహించిన సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ముందుగా భగత్ సింగ్ కాలనీ, జయరాం కాలనీలలో 50లక్షల 30వేలతో నిర్మించిన సీసీ రోడ్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. వ్యవసాయశాఖ అధికారులు, రైతులతో కలిసి కందులు పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు 2కోట్ల రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఇంటి వద్ద సంక్షేమ పథకాలు వివరిస్తూ..ఇందులో మీకు ఏవి వచ్చాయి.. ఏవి అందలేదన్నది తెలుసుకున్నారు. అన్ని చోట్ల ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా.. అందరికీ తల్లికి వందనం పథకం అందిందన్నారు. పింఛన్లు ఇంటి వద్దకే వచ్చి.. 1వ తేది ఉదయాన్నే అందిస్తున్నారని వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. ఇంకా కొంత మందికి గత ప్రభుత్వంలో కక్షపూరితంగా చేసిన చర్యల వలన పథకాలు అందడం లేదని.. కచ్చితంగా నెల రోజుల్లోపు వీటిని





పరిష్కరిస్తామన్నారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు త్వరలోనే అందుతాయన్నారు. అన్నదాత సుఖీభవ పథకంకింద రైతులకు 20వేల రూపాయల ఆర్థిక సాయం 20రోజుల్లో అందుతుందన్నారు. వచ్చే నెల 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. ఆత్మకూరు మండలంలో గతంలో ఎప్పుడూ జరగని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. సుమారు



12కోట్లతో వివిధ పథకాల కింద రోడ్లు నిర్మించామన్నారు. ఉపాధి హామీ కింద 19.02 కోట్లు విడుదల చేశారన్నారు. కొత్తగా 8కోట్లతో 2 విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్టు చెప్పారు. 4.92 కోట్లతో 97 గోకులం షెడ్లు, 3.67 కోట్లు సబ్సిడీతో 486మందికి డ్రిప్పు, స్ప్రింకర్లు అందజేసినట్టు వివరించారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 26.99 కోట్లు, 5,867 మందికి సంవత్సరానికి 12.02 కోట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం కింద 6,732 మందికి 9.42 కోట్లు, ముఖ్యమంత్రి సహాయనిధికింద 44 మందికి 43 లక్షలు అందించామన్నారు. వీటితో పాటు ఇంకా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్టు వివరించారు. కానీ గత ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సొంత మండలాన్ని కూడా అభివృద్ధి చేసుకోలేకపోయాడని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు. పైగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులకు రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించడం, సంక్షేమ పథకాలు అందకుండా చేశారన్నారు. ఈ రోజు పార్టీలు చూడకుండా పథకాలు అందజేస్తున్నామన్నారు. ఎన్నో చోట్ల రోడ్ల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. త్వరలోనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్లతో పాటు ఇళ్ల పట్టాలు అందజేస్తామన్నారు. పూలహారాలు, బొకేల స్థానంలో నాయకులు కార్యకర్తలు, అధికారులు అందజేసిన నోట్ పుస్తకాలను కస్తూరి బా పాఠశాలలోని విద్యార్థులకు అందజేశారు..



### రూ.15.20లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

ఆత్మకూరు మండలానికి పలువురికి రూ.15.20లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పరిటాల సునీత అందజేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని 6మందికి ఈ చెక్కులు అందజేయగా.. వారు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఖర్చు పెట్టుకున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే స్పందిస్తున్నారన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టడానికైనా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# కార్యకర్తలు 50కోట్లు

నమ్ముకున్న కార్యకర్తకు సొంత నిధి ద్వారా ఎటా 10 కోట్లు

నా విజయానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటా

కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటా


ఇటు కార్యకర్తలు అటు ప్రజా సంక్షేమమే నా లక్ష్యమన్న మంత్రి నారాయణ

కార్యకర్తలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి



నెల్లూరు : పార్టీని నమ్ముకొని.. సార్వత్రిక ఎన్నికల్లో తన వెంట నడిచి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. సొంత నిధుల నుండి కార్యకర్తలకు ఏటా 10 కోట్లు లెక్కన 5 సంవత్సరాలకు 50 కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.. అందులో భాగంగా కార్యకర్తల సంక్షేమ నిధి నుండి బుధవారం 175 మంది 45 లక్షలు రూపాయల చెక్కులను మంత్రి నారాయణ సతీమణి రమాదేవితో కలిసి గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు నగర సమగ్రాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్నామని..ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులు సెరవేగంగా జరుగుతున్నాయన్నారు..స్వీపింగ్ మిషన్ లతోనే ఇకపై రోడ్లు శుభ్రం చేస్తామన్నారు..28 స్వీపింగ్ మిషన్ లను కార్పొరేషన్ కి ఇవ్వటం జరిగిందని..సిటీ లో 5 వేల మందికి ఇంటిపట్టాలు ఇప్పించాలన్నదే నా లక్ష్యం అని తెలిపారు..మంచినీటి ప్రాజెక్టుకు 120 కోట్లు మంజూరు అయ్యాయని..డిసెంబర్ కల్లా సంగం బ్యారేజ్ నుంచి ప్రతీ ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు..డ్రైన్ల మరమ్మత్తులు ,కొత్తడ్రైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని..50 కోట్లతో మేజర్ కెనాల్స్ రివిట్ మెంట్ పనులు ప్రారంభిస్తున్నామని..అభివృద్ధి పనుల్లో ఆక్రమణ దారులకు ఎవరూ ఒత్తాసు పలకొద్దని మంత్రి తెలిపారు.. ఖజానా ఖాళీ అయినా అభివృద్ధి కొనసాగిస్తున్నామన్నారు..ఓపిక పడితే హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మంత్రి వెల్లడించారు.. అనంతరం మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి మాట్లాడారు మంత్రి నారాయణ సార్ మాటల మనిషి కాదని..చేసింది చెప్పుకొనే వ్యక్తి కూడా కాదని.. అనుకున్న పని చేసి తీరుతారని మంత్రి సతీమణి రమాదేవి తెలిపారు..విమర్శలను అభివృద్ధితో తిప్పికొడతారని.. ఆంధ్రకి 5 స్వచ్ఛ అవార్డులు సాధించిన ఘనత మంత్రి నారాయణ సార్కే దక్కుతుందన్నారు..నారాయణ హాస్పిటల్స్ లో చికిత్స పై వచ్చే కార్యకర్తలకి అండగా నిలుస్తున్నారని..వీఆర్‌ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దారని..భవిష్యత్తులో మరిన్ని స్కూల్స్ ని అదే తరహాలో ఆధునీకరించబోతున్నారని ఆమె తెలిపారు..పిల్లా ,పెద్దా ఆరోగ్యం కోసం అలోచించి అడుగులు వేస్తున్నారని..పార్కులను ఆధునీకరించి అన్ని హంగులతో సిద్ధం చేస్తున్నామన్నారు..నారాయణ సార్ ఆధ్వర్యంలో మరెన్నో అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి సతీమణి రమాదేవి తెలిపారు.. అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ నారాయణ అంటే అభివృద్ధి ,అభివృద్ధి అంటే నారాయణ గారని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తల్లాపాక అనురాధ అన్నారు..సిటీ నియోజక వర్గ స్లోగన్ ఇదే అని..నారాయణ మంత్రమే అభివృద్ధి తంత్రం అన్నారు..నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో నారాయణ సార్ లాంటి నేతను ఇప్పటివరకు నా జీవిత చరిత్రలో చూడలేదన్నారు.. ఏడాదికి 10 కోట్ల సొంతనిధులతో నారాయణ సార్ దంపతులు కార్యకర్తలకు సహాయం అందిస్తున్నారని..నారాయణ సార్ కి 2029 ఎన్నికల్లో లక్షా మెజారిటీ ఇచ్చి కృతజ్ఞత తెలుపుదామన్నారు..నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేద్దామన్నారు..ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు , మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్లు ,క్లస్టర్ ఇంచార్జిలు ,డివిజన్ ప్రెసిడెంట్లు ,కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు .

# భార్యభర్తలూ బీకేర్‌ఫుల్.. ఈ అలవాట్లు ఉంటే మీ రిలేషన్‌షిప్‌కు ఎండ్ కార్డే..



వివాహం తర్వాత సంబంధాన్ని కొనసాగించడం కేవలం ఒక ఆచారం కాదు.. బాధ్యత.. భార్యాభర్తల సంబంధం ప్రేమ.. అనురాగాలు, ఆప్యాయతకు మరో పేరు.. ఒకరినొకరు అర్థం చేసుకుంటే.. ఆ బంధం కలకాలం కొనసాగుతుంది.. ఇతరులకు ఆదర్శవంతంగా మారుతుంది.. కానీ అపార్థాలు, విభేదాలు, నిర్లక్ష్యం క్రమంగా సంబంధంలోకి ప్రవేశించినప్పుడు, బలమైన సంబంధాలు కూడా బలహీనపడతాయి.. చాలా సార్లు, తెలిసి తెలియకుండానే బంధం అకస్మాత్తుగా తెగిపోవచ్చు.వివాహం అనేది ప్రేమ, నమ్మకం, అవగాహన అనే పునాదిపై ఆధారపడిన సంబంధం.. కానీ కొన్నిసార్లు కొన్ని చిన్న అలవాట్లు, ప్రవర్తన ఈ సంబంధాన్ని లోపలి నుంచి విషపూరితంగా మారుస్తాయి.. అంతేకాకుండా.. మంచి రిలేషన్‌షిప్ కు ఎండ్ కార్డ్ పడేలా చేస్తాయి. ప్రారంభంలో, ఈ విషయాలు సాధారణమైనవిగా అనిపిస్తాయి.. కానీ క్రమంగా ఈ విషయాలు సంబంధంలో దూరాన్ని సృష్టించడానికి కారణమవుతాయి. భార్యాభర్తల మధ్య గొడవలు, ఎగతాళి చేయడం, ఒకరికొకరు సమయం ఇవ్వకపోవడం లేదా ఎల్లప్పుడూ ఒకరినొకరు చెడుగా మాట్లాడటం వంటి ప్రవర్తనలు సంబంధాన్ని బలహీనపరుస్తాయి. మీ సంబంధం బలంగా ఉండాలని మీరు కోరుకుంటే, కాలక్రమేణా ఈ అలవాట్లను గుర్తించి సరిదిద్దుకోవడం చాలా ముఖ్యం. ఆ అలవాట్లు ఏమిటో ఈ కథనంలో తెలుసుకోండి..ఏయే అలవాట్లు సంబంధాలను విడాకుల వరకు తీసుకెళ్తాయి.. అవేంటో తెలుసుకోండి..

కుటుంబసభ్యుల గురించి చెడుగా లేదా తప్పుగా మాట్లాడటం..చాలా సార్లు భార్యాభర్తలు తమ భాగస్వామి కుటుంబ సభ్యుల గురించి చెడుగా మాట్లాడతారు లేదా వారిలో తప్పులు కనుగొంటారు. మీరు కూడా ఇలా చేస్తుంటే జాగ్రత్తగా ఉండండి. మీ ఈ అలవాటు మీ భాగస్వామిని మీ నుండి శాశ్వతంగా దూరం చేస్తుంది. మీరు కూడా మీ సంబంధం బలంగా ఉండాలని కోరుకుంటే.. మీరు మీ భాగస్వామిని అలాగే అతని/ఆమె కుటుంబాన్ని గౌరవించడం ముఖ్యం. దీనితో పాటు, మీ సంబంధాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మీరు మీ భాగస్వామిని ఎవరితోనూ పోల్చకుండా ఉండాలి.ఏదో ఒక విషయం గురించి గొడవ చేయడం..కొంతమందికి చిన్న చిన్న విషయాలను కూడా పెద్ద విషయంగా చూపించే అలవాటు ఉంటుంది. మీరు ఇలా చేస్తే, అది మీకు, మీ భాగస్వామికి మధ్య దూరాన్ని సృష్టిస్తుంది. మీరు మీ సంబంధాన్ని బలోపేతం చేసుకోవాలనుకుంటే, మీరు ఒకరి చిన్న విషయాలను మరొకరు విస్మరించడం నేర్చుకోవాలి. ఎందుకంటే చిన్న విషయాలకు వాదించడం వల్ల సంబంధం బలహీనపడవచ్చు లేదా చెడిపోవచ్చు.ఇవి కూడా చదవండిషేర్ చేసే.. అలవాటు కూడా మీ సంబంధాన్ని పాడు చేస్తుంది.మీరు మీ సంబంధానికి సంబంధించిన ప్రతిదాన్ని సోషల్ మీడియాలో ఇతరులకు పంచుకుంటుంటే జాగ్రత్తగా ఉండండి. మీ సంబంధంలో ఏదైనా విషయం గురించి ఎప్పుడైనా వాదన జరిగితే, మీ భాగస్వామితో మాట్లాడే బదులు, మీరు స్టేటస్ లేదా కథను పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయకుండా ఉండాలి. సోషల్ మీడియాలో ఇలాంటి క్షణాల్లో అప్‌డేట్‌లు ఇవ్వడం వల్ల మీ సంబంధం దెబ్బతింటుంది. సోషల్ మీడియా ద్వారా ఒకరినొకరు ఎగతాళి చేసుకోవడం లేదా వ్యాఖ్యానించడం లాంటి వాటికంటే.. మీరు ముఖాముఖిగా కూర్చుని ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలి.


# కూరగాయలు, పండ్లు ప్లాస్టిక్ బ్యాగ్స్ లో నిల్వ చేస్తున్నారా..? అయితే మీకో షాకింగ్ న్యూస్..





ప్రస్తుతం మానవ జీవితం సమస్తం ప్లాస్టిక్ మయం. ఆహారపు వస్తువులు ఇంటికి తీసుకుని రాలన్నా, ఆహార పదార్థాలు నిల్వ చేయలన్నా.. ఇలా ప్రతి దానికి ప్లాస్టిక్‌ను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అవును టీ బ్యాగులు, శాండ్‌విచ్‌లు లేదా ప్యాక్ చేసిన ఆహారం ఇలా ప్రతిదానికి ప్లాస్టిక్ బ్యాగ్స్ నే ఉపయోగిస్తున్నారు. కొంతమంది ప్లాస్టిక్ కవర్స్ లో పెట్టిన కూరగాయలు వంటి వాటిని కూడా ఫ్రిజ్‌లో కూడా ఇలా నిల్వ చేస్తారు. అయితే ఇలా ప్లాస్టిక్ బ్యాగుల వాడకం ఆరోగ్యంపై ఎంత చెడు ప్రభావాన్ని చూపుతుందో మీకు తెలుసా. దీనికి సంబంధించిన ఒక పరిశోధన బయటకు వచ్చింది. దాని గురించి తెలుసుకుందాం భారతీయ ఇళ్లలో మహిళలు తరచుగా కూరగాయలు కొని వాటిని ప్లాస్టిక్ సంచులలో పెట్టి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. ఈ అలవాటు సర్వసాధారణం. అయితే ఈ అలవాటు ఎంత ప్రమాదకరమో ఎవరూ ఊహించరు. ఇటీవల ఒక అధ్యయనం ప్లాస్టిక్ సంచులలో ఉంచిన వస్తువులు ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో వెల్లడించింది.ఈ రోజుల్లో మనం చాలా ఆహార పదార్థాలను ప్లాస్టిక్ సంచులలో లేదా కంటైనర్లలో పెట్టడం సర్వసాధారణం. తరువాత వాటిని ఫ్రిజ్‌లో నిల్వ చేస్తారు. అది బయటి నుంచి తెచ్చిన శాండ్‌విచ్ అయినా లేదా ప్యాక్ చేసిన ఆహారం అయినా.. ఇది సాధారణ అలవాటు. అయితే ఈ అలవాటు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తుందో ఈ రోజు తెలుసుకుందాం?పరిశోధన ఏం చెబుతోంది? %ఫ్రీజీ% సైన్స్ ఆఫ్ ఫుడ్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం గాజు, ప్లాస్టిక్ బాటిళ్ల మూతలను పదే పదే తెరవడం, మూసివేయడం వల్ల వాటిలో ఉండే మైక్రోప్లాస్టిక్, నానోప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయి. అవి మనం తాగే పానీయాలలో కరిగిపోతాయని వివరిస్తుంది.ఈ 4 కూరగాయలు ఆరోగ్యానికి మంచివే.. థైరాయిడ్ రోగులకు విషంతో సమానంఆహార పదార్థాలపై పరిశోధన చేసే సంస్థ ఫుడ్ ప్యాకేజింగ్ ఫోరం సైంటిఫిక్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఈ విషయంపై స్పందిస్తూ. బాటిల్ తెరవడానికి చేసే ప్రతి ప్రయత్నంతో మైక్రోప్లాస్టిక్‌ల సంఖ్య పెరుగుతుందని పరిశోధనలో తేలింది. అంటే బాటిల్ తెరిచిన ప్రతిసారీ, మైక్రో, నానోప్లాస్టిక్‌లు విడుదలవుతాయి. అధ్యయనం ప్రకారం ఇప్పటివరకు బీర్, క్యాన్డ్ ఫిష్, రైస్, మినరల్ వాటర్, టీ బ్యాగులు, టేబుల్ సాల్ట్, టేక్‌అవే ఫుడ్ , సాఫ్ట్ డ్రింక్స్ వంటి ఆహారాలు , పానీయాలలో సూక్ష్మ, నానోప్లాస్టిక్ కణాలు కనుగొనబడ్డాయి.మైక్రోప్లాస్టిక్స్ అంటే ఏమిటి? మైక్రోప్లాస్టిక్‌లు అంటే ఇవి చిన్న ప్లాస్టిక్ కణాలు. అవి కనిపించవు. అవి ప్లాస్టిక్ విచ్ఛిన్నం ద్వారా ఏర్పడతాయి. కొన్నిసార్లు వాటి పరిమాణం కొంచెం పెద్దదిగా ఉండవచ్చు. శాస్త్రవేత్తల ప్రకారం వీటిని ప్రతి ప్లాస్టిక్ వస్తువులోనూ కనుగొంటారు. ఇప్పుడు అవి మన ఆహార పదార్థాలకు కూడా చేరుకున్నాయని ఇటీవలి పరిశోధనలో కూడా ఇది వెల్లడైంది. ఈ మైక్రోప్లాస్టిక్‌లు ఇప్పుడు ఆహారాన్ని ఎలా కలుషితం చేస్తున్నాయో స్పష్టంగా వివరిస్తుంది. ఇవి ఆరోగ్యంపై కూడా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి.ప్లాస్టిక్ సంచులలో ఆహారాన్ని నిల్వ చేయడం ఎంత ప్రమాదకరం? ప్రస్తుతం ప్లాస్టిక్ ని ప్రతిదానిలోనూ వాడుతున్నారు. అది ఆహారం, పానీయం లేదా పాత్రలు కావచ్చు. అటువంటి పరిస్థితిలో మైక్రోప్లాస్టిక్‌లు మన ఆహారం, పానీయం, వంటగదిలో వేగంగా కలిసిపోతున్నాయి. ఇది మన ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిస్తున్నాయి. ఈ కణాలు చాలా చిన్నవిగా ఉండటం వలన అవి ఒక వ్యక్తి కణజాలాలలో కలిసిపోతాయి. రక్తం ద్వారా శరీరమంతా వ్యాప్తి చెందుతాయి. ప్యాక్ చేసిన ఆహారాన్ని పరిశోధించగా 96% వరకు మైక్రోప్లాస్టిక్‌లు కనుగొనబడ్డాయని పరిశోధన పేర్కొంది.శరీరంపై మైక్రోప్లాస్టిక్స్ చెడు ప్రభావం ఇటీవలి పరిశోధనలో మైక్రోప్లాస్టిక్‌లు ఇప్పుడు ప్రజల రక్తం, ఊపిరితిత్తులు, మెదడుల్లో కూడా వ్యాపిస్తున్నాయని తేలింది. 80% మంది రక్తంలో మైక్రోప్లాస్టిక్‌లు ఉన్నాయని ఒక అధ్యయనం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు చాలా మంది దీని బారిన పడుతున్నారు. అదే సమయంలో దీని వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా పెరిగింది. మరో పరిశోధనలో దాదాపు 58% మంది ధమనులలో మైక్రోప్లాస్టిక్‌లు ఉన్నట్లు తేలింది. దీని కారణంగా మైక్రోప్లాస్టిక్స్ ఉన్నవారిలో గుండెపోటు, స్ట్రోక్ వచ్చే అవకాశాలు 4.5 రెట్లు ఎక్కువగా ఉన్నాయి.మైక్రోప్లాస్టిక్స్ వల్ల కలిగే దీర్ఘకాలిక వాపు గురించి హార్వర్డ్ పరిశోధకులు కూడా ప్రత్యేక ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల శరీరంలో మంట చాలా కాలం పాటు కొనసాగుతుంది. శరీరంలో దీర్ఘకాలిక వాపు, గుండె జబ్బులు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడే ప్రమాదాన్ని పెంచుతుంది.ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకుండా కూరగాయలను ఎలా నిల్వ చేయాలంటే కూరగాయలు లేదా ఇతర వస్తువులను ప్లాస్టిక్ సంచులలో నిల్వ చేయడానికి బదులుగా అనేక ఇతర పద్ధతులను ప్రయత్నించవచ్చు. దీని కోసం నెట్ బ్యాగులు, స్టీల్ పాత్రలు లేదా మంచి పదార్థంతో తయారు చేసిన బుట్టలను ఉపయోగించవచ్చు. అయితే మనకు అవసరమైనన్ని కూరగాయలు లేదా పండ్లు మాత్రమే కొనుగోలు చేయాలి. షాపింగ్ చేసేటప్పుడు బట్టతో చేసిన బ్యాగ్ లు లేదా నెట్ బ్యాగులను తీసుకెళ్లండి.మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

# ర్షంలో ఐస్ క్రీం తినే అలవాటు మీకూ ఉందా? ముందీ విషయం తెలుసుకోండి..



సాధారణంగా వేసవిలో చల్లని ఐస్ క్రీం తినడం షరా మామూలే. దీనివల్ల పెద్దగా ఆరోగ్య సమస్యలు ఉండవు. కానీ చాలా మంది వర్షాకాలంలో కూడా ఐస్ క్రీం తినడానికి ఇష్టపడతారు. ఈ సమయంలో వీలైనంత వేడి ఆహారాలు తినడం మంచిది. కానీ కొంతమంది ఎంత వర్షం కురిసినా, ఎంత చలిగా ఉన్నా, ఏ సమయంలోనైనా ఐస్ క్రీం తింటుంటారు..పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల వారు ఐస్ క్రీం తినడానికి ఇష్టపడతారు. అయితే కొంతమంది సీజన్‌తో పనిలేకుండా అన్ని కాలాల్లో అన్ని సమయాల్లో తినేస్తుంటారు. సాధారణంగా వేసవిలో చల్లని ఐస్ క్రీం తినడం షరా మామూలే. దీనివల్ల పెద్దగా ఆరోగ్య సమస్యలు ఉండవు. కానీ చాలా మంది వర్షాకాలంలో కూడా ఐస్ క్రీం తినడానికి ఇష్టపడతారు. ఈ సమయంలో వీలైనంత వేడి ఆహారాలు తినడం మంచిది. కానీ కొంతమంది ఎంత వర్షం కురిసినా, ఎంత చలిగా ఉన్నా, ఏ సమయంలోనైనా ఐస్ క్రీం తింటుంటారు. కానీ వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయా? వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం మంచిదేనా? వంటి సందేహాలకు ఇక్కడ సమాధానం తెలుసుకుందాం..జలుబు, దగ్గు, ఛాతీ బిగుతుగా అనిపించడంవర్షాకాలంలో వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా వేడి ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని నిపుణులు చెబుతుంటారు. ఇందుకు విరుద్ధంగా చల్లని ఆహారాలు తీసుకోవడం మంచిది కాదని వైద్యులు అంటున్నారు. ముఖ్యంగా ఐస్ క్రీం వంటి ఆహారాలు చల్లని వాతావరణంలో తీసుకుంటే జలుబు, దగ్గు, ఛాతీ బిగుతు వంటి సమస్యలు వస్తాయి. అంతే కాదు కొన్ని రకాల ఇన్ఫెక్షన్లు కూడా సంభవించవచ్చు.వేగంగా ఊబకాయంఐస్ క్రీంలో చక్కెర, కేలరీలు, అనవసరమైన కొవ్వు పదార్థాలు ఉండటం వల్ల ఇది ఊబకాయం, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. దీన్ని తినడం వల్ల శరీరంలో ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది డయాబెటిస్‌కు కూడా దారితీస్తుంది. అలాగే వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. గొంతు నొప్పి వంటి సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అంతే కాదు వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల మెదడులోని నరాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తలనొప్పి, దంత సమస్యలు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. ఐస్ క్రీం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇది ఊబకాయానికి కూడా దారితీస్తుంది. కాబట్టి మీకు చాలా ఇష్టం ఉన్నప్పటికీ వర్షాకాలంలో ఐస్ క్రీం తినకపోవడమే మంచిది.

# రాత్రంతా నానబెట్టిన మెంతుల నీటిని తీసుకోవడం వల్ల అదిరిపోయే ప్రయోజనాలు..



ఆరోగ్యంగా ఉండటానికి ఆహారంలో విత్తనాలు, గింజలను చేర్చుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా విత్తనాలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వాటిని తినడం వల్ల ఊహించని లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా మీరు విత్తనాలను నానబెట్టిన తర్వాత తినడం వల్ల వాటి పోషక విలువలు పెరుగుతాయి. వాటిని నానబెట్టిన నీరు తాగడం వల్ల కూడా శరీరానికి మరిన్ని ప్రయోజనాలను అందిస్తాయి. అలాంటివే మెంతులు కూడా. రాత్రంతా మెంతులు నీళ్లలో నానబెట్టి ఆ మర్నాడు ఉదయాన్నే ఆ నీటిని తాగేయాలి.. దీంతో ఎలాంటి లాభాలు ఉన్నాయంటో ఇక్కడ తెలుసుకుందాం...మెంతులు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. రోజూ మెంతులు నానబెట్టి నీళ్లు తాగడం మలబద్ధకాలను నివారిస్తుంది. మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి, ఇది మధుమేహం నివారణలో సహాయపడుతుంది. మెంతులు మీ శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటి ద్వారా మీరు అనేక రోగాలకు దూరంగా ఉండవచ్చు. మెంతులు మీ మెటబోలిజాన్ని వేగవంతం చేస్తాయి. బరువు తగ్గించడంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. మెంతుల నీరు చర్మ ఆరోగ్యాన్ని పెంచుతుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి, చర్మాన్ని నిగారించడానికి సహాయపడుతుంది. మెంతులు నానబెట్టిన నీటిని ప్రతిరోజు ఉదయాన్నే తాగడం వల్ల మీరు చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.మెంతి నీరు అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో అధిక ఫైబర్ కంటెంట్ ఉంటుంది. దీని వల్ల ఆరోగ్యం మెరుగు పడేందుకు ఎంతగా ఉపయోగపడుతుంది. ఈ నీరు ఆకలిని అణచివేయడం, జీవక్రియ రేటును పెంచడం, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడం ద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇలా తయారు చేసిన మెంతి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎల్‌డిఎల్ (చెడు) కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీని వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా అడ్డుకుంటుంది .మెంతినీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత కలిగిన వ్యక్తులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరంలో ఆర్మోన్ల సమతుల్యతకు మెంతి నీరు అద్భుతంగా పని చేస్తుంది. మెంతి నీరు దాని ఫైటోఈస్ట్రోజెన్ కం టెంట్‌కు ప్రసిద్ధి చెందింది. ఇది హార్మోన్ల అసమతుల్యతను నియంత్రించడంలో సహాయ పడుతుంది. మెంతి నీళ్లలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఎఫెక్ట్స్ ఉండే కాంపౌండ్స్ ఉంటాయి, ఆర్థరైటిస్, ఆస్తమా వంటి ఇన్‌ఫ్లమేషన్-సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

## మీరు నెయ్యి వాడుతున్నారా..?


## సూపర్ ఫుడ్‌గా పిలిచే ఈ బ్రాండ్ సర్వరోగనివారిణి..




నెయ్యితో రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. చర్మానికి పోషణనిచ్చి సహజమైన మెరుపును అందిస్తుంది. జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. మితంగా తీసుకుంటే గుండె ఆరోగ్యానికి తోడ్పడే ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇకపోతే, మార్కెట్లో దీనిని గుర్తించటం చాలా ఈజీ. మంచి %ూ%2 నెయ్యి వగరు వాసనతో లోతైన రుచిని కలిగి ఉంటుంది.చాలా భారతీయుల్లో తమ ఇళ్లలో నెయ్యిని ప్రతిరోజూ ఉపయోగిస్తారు. వంట నుండి మొదలు ఆయుర్వేద వైద్యం వరకు చాలా సంవత్సరాలుగా నెయ్యి ఉపయోగించబడుతోంది. బాలీవుడ్ ప్రముఖులు, ఆయుర్వేద నిపుణులు కూడా నెయ్యి ప్రయోజనాలను పదే పదే వెల్లడిస్తుంటారు. ఈ క్రమంలోనే మార్కెట్లో ఆవు నెయ్యిని అమ్మే చాలా మంది విక్రేతలు, రకరకాల బ్రాండ్లు అందుబాటులోకి వచ్చాయి. వారంతా కేవలం తమ సొంత ప్రయోజనాల కోసం ప్రజలకు హాని చేస్తున్నారు. అవును, నెయ్యిలో అనేక రకాల కల్తీలు జరుగుతాయి. దీని కారణంగా దాని స్వచ్ఛత, పోషక విలువలు పూర్తిగా పోతాయి. అది అనారోగ్యకరమైన కొవ్వు రూపంలో మన శరీరంలోకి వెళ్లి ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. కానీ నిజమైన నెయ్యి ఆరోగ్యానికి వివిధ మార్గాల్లో ప్రయోజనకరంగా పనిచేస్తుంది. మీరు స్వచ్ఛమైన, దేశీ సేంద్రీయ నెయ్యిని కొనాలనుకుంటే, కొన్ని బ్రాండ్‌లను మాత్రమే విశ్వసించవచ్చు. ఈ రోజు మనం కొన్ని విశ్వసనీయ బ్రాండ్ల నెయ్యి గురించి ఇక్కడ తెలుసుకుందాం సేంద్రీయ ఆవు నెయ్యి, ముఖ్యంగా గడ్డి మేత ఆవుల నుండి పొందే %ూ%2 నెయ్యి, విటమిన్ %ూ%, విటమిన్ %ణ%, విటమిన్ విటమిన్ %ఖ%2 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. దీనితో పాటు, ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వు ఉంటుంది. ఇది శరీరానికి ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.స్వచ్ఛమైన %ూ%2 నెయ్యి క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మీ చర్మ ఆరోగ్యాన్ని రోజురోజుకూ మెరుగుపరుస్తుంది. మరోవైపు, బరువు పెరగడం వల్ల నెయ్యి తినని వారు, రోజూ ఒక చెంచా గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకోవడం కూడా బరువు నిర్వహణలో సహాయపడుతుంది. %ూ%2 నెయ్యి కేవలం కొవ్వు మాత్రమే కాదు. ఇది శరీరంలోని బహుళ వ్యవస్థలకు మద్దతు ఇచ్చే పోషక శక్తి కేంద్రం. అందుకే దీనిని సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. దీనిలోని విటమిన్ ఎ దృష్టి, చర్మం, రోగనిరోధక శక్తికి అవసరం. విటమిన్ డి కాల్షియం శోషణ, ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది. నెయ్యిలోని విటమిన్ ఇ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే యాంటీఆక్సిడెంట్. విటమిన్ %ఖ%2 గుండె ఆరోగ్యం, ఎముక ఖనిజీకరణకు మద్దతు ఇస్తుంది. ఒమేగా-3 %డ% ఒమేగా-9 కొవ్వు ఆమ్లాలు గుండె, మెదడు పనితీరును మెరుగుపరచడానికి ప్రసిద్ధి చెందాయి. ఈ నెయ్యిలోని కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్ (%జూా%) కొవ్వు జీవక్రియలో సహాయపడుతుంది. వాపును తగ్గించవచ్చు.అంతేకాదు.. ఇది సులభంగా జీర్ణమయ్యే సామర్థ్యం, పోషక సాంద్రత కారణంగా, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, అథ్లెట్లు, అనారోగ్యం నుండి కోలుకుంటున్న వ్యక్తులకు ఇది ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌కు మద్దతునిస్తుంది. జీర్ణవ్యవస్థలో మంటను తగ్గిస్తుంది. కొవ్వులో కరిగే విటమిన్ల శోషణను మెరుగు చేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం శరీర దోషాలను సమతుల్యం చేసుకోవచ్చు. పాలు లేదా పనీర్ వంటివి పడని చాలా మంది వ్యక్తులు %ూ%2 నెయ్యిని తినేటప్పుడు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ కనిపించలేదని చెప్పారు. నెయ్యితో రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. చర్మానికి పోషణనిచ్చి సహజమైన మెరుపును అందిస్తుంది. జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. మితంగా తీసుకుంటే గుండె ఆరోగ్యానికి తోడ్పడే ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇకపోతే, మార్కెట్లో దీనిని గుర్తించటం చాలా ఈజీ. మంచి %ూ%2 నెయ్యి వగరు వాసనతో లోతైన రుచిని కలిగి ఉంటుంది.

## ఈ నాలుగు కూరగాయలు ఆరోగ్యానికి మంచివే..

## థైరాయిడ్ రోగులకు విషంతో సమానం..





మానవ శరీరంలో మెడ భాగంలో ఉండే ఒక చిన్న సీతాకోకచిలుక ఆకారంలో ఉండే థైరాయిడ్ గ్రంథి మన శరీర జీవక్రియను నియంత్రిస్తుంది. జీవక్రియ, పెరుగుదల, అభివృద్ధి వంటి అనేక శరీర విధులను నియంత్రించే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అయితే ఈ థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పనిచేయనప్పుడు అనేక సమస్యలు వస్తాయి. థైరాయిడ్ రోగులకు మందులతో పాటు సరైన ఆహారం తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఈ రోజు థైరాయిడ్ సమస్య ఉన్నవారు ఏ కూరగాయలను తినకూడదో ఈ రోజు తెలుసుకుందాంమన మెడలోని థైరాయిడ్ గ్రంథి ఒక చిన్న గ్రంథి. అయితే చాలా ముఖ్యమైన అవయవం. ఇది మన శరీర జీవక్రియ (ఆహారాన్ని శక్తిగా మార్చడం), శక్తి స్థాయిలు, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. థైరాయిడ్ సరిగ్గా పనిచేయనప్పుడు చాలా ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్లు తక్కువగా ఉత్పత్తి అయ్యే హైపోథైరాయిడిజం సమస్య ఉన్నవారు మందులతో పాటు, సరైన ఆహారం కూడా తీసుకోవడం చాలా ముఖ్యం. సాధారణంగా ఆరోగ్యకరమైనవిగా భావించే కొన్ని కూరగాయలు థైరాయిడ్ సమస్యని పెంచుతాయి. థైరాయిడ్ రోగులు ఏ కూరగాయలను తినకూడదు లేదా జాగ్రత్తగా తినాలి అనే విషయం ఈ రోజు తెలుసుకుందాం..క్యాబేజీ కుటుంబానికి చెందిన కూరగాయలు థైరాయిడ్ రోగులు కొన్ని కూరగాయలు తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వీటిని గోయిట్రోజెనిక్ అంటారు. ఇవి థైరాయిడ్ గ్రంథి అయోడిన్‌ను గ్రహించే సామర్థ్యాన్ని అడ్డుకునే సమ్మేళనాలు. థైరాయిడ్ హార్మోన్లను తయారు చేయడానికి అయోడిన్ చాలా ముఖ్యమైనది. ఈ వర్గంలో ప్రధానంగా క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రోకలీ, బ్రస్సెల్స్ మొలకలు వంటి క్రూసిఫెరస్ కూరగాయలు ఉన్నాయి. ఈ కూరగాయలలో గ్లూకోసినోలేట్స్ అనే పదార్థాలు ఉంటాయి. ఇవి శరీరంలోని థైరాయిడ్ పనితీరుకు అంతరాయం కలిగిస్తాయి. థైరాయిడ్ సమస్య ఉన్నవారు పొరపాటున కూడా క్యాబేజీ కుటుంబానికి చెందిన కూరగాయలు తినకూడని సూచిస్తారు.పచ్చిగా, అధికంగా తినొద్దు క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రోకలీ, బ్రస్సెల్స్ మొలకలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ.. థైరాయిడ్ రోగులు వాటిని పచ్చిగా తినకూడదు. పచ్చిగా ఉన్నప్పుడు వాటిలో అధిక గైట్రోజెనిక్ లక్షణాలు ఉన్నాయి. కనుక వాటిని తినాలంటే (ఉడకబెట్టడం లేదా ఆవిరిపట్టడం) ఉడకబెట్టి తినడం వలన ఈ సమ్మేళనాల ప్రభావం గణనీయంగా తగ్గుతుంది. కనుక ఎవరైనా థైరాయిడ్ సమస్యతో ఇబ్బంది పడుతుంటే.. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రోకలీ, బ్రస్సెల్స్ మొలకలను పచ్చిగా తినొద్దు. , వాటిని ఎల్లప్పుడూ బాగా ఉడికించి, పరిమిత పరిమాణంలో తినండి. వీటి రసం రూపంలో లేదా అధికంగా తినడం లేదా పచ్చిగా తినవద్దు. ఎందుకంటే ఇది ఆరోగ్య సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.కోటి తలంబ్రాల మహా యజ్ఞానికి వానర సేన శ్రీకారం..నిపుణుల సలహా ఏమిటంటే ఈ కూరగాయలతో పాటు సోయా ఉత్పత్తులు కూడా గైట్రోజెనిక్ కావచ్చని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. కనుక థైరాయిడ్ రోగులు వీటిని మితంగా తీసుకోవాలి. అదనంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, గ్లూటెన్ వినియోగం కూడా కొంతమంది థైరాయిడ్ రోగులకు ముఖ్యంగా హషిమోటోస్ థైరాయిడిటిస్ ఉన్నవారికి సమస్యాత్మకంగా ఉంటుంది.అయితే తినే ఆహారం మాత్రమే థైరాయిడ్‌ను నయం చేయదని.. మందులతో పాటు ఆరోగ్య అలవాట్లు కూడా సమస్య నివారణకు సహాయపడుతుంది. ఎవరైనా థైరాయిడ్ రోగి అయితే వైద్యుడిని లేదా అర్హత కలిగిన డైటీషియన్‌ను సంప్రదించండి. మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

## రెండు రోజుల లాభాలకు బ్రేక్

# రియాల్టీ, హెల్త్‌కేర్ స్టాక్స్‌కు భారీ నష్టం



దేశీయ ఈక్విటీ మార్కెట్లలో రెండు రోజుల లాభాలకు శుక్రవారం బ్రేక్ పడింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ రోజంతా ఒడిదొడుకులను ఎదుర్కొంటూ చివరకు నష్టాలతో ముగిసింది. గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ ధోరణి నేపథ్యంలో రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, హెల్త్ కేర్ స్టాక్స్ పతనం అయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్లు కూడా నిధులు ఉపసంహరించడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 329.92 పాయింట్లు (0.43శాతం) నష్టంతో 76,190.46 పాయింట్ల వద్ద ముగిసింది.ఇంట్రాడే ట్రేడింగ్‌లో 428.63 పాయింట్ల పతనంతో 76,091.75 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 113.15 పాయింట్ల పతనంతో 23,092.20 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టర్బో, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ తదితర స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. మరోవైపు, హిందూస్థాన్ యూనీ లివర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, షాంఘై, హాంకాంగ్ మార్కెట్‌లు లాభాలతో ముగిస్తే, టోక్యో మార్కెట్ నష్టాలతో స్థిర పడింది. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) రూ.5,462.52 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 0.27శాతం పుంజుకుని 78.50 డాలర్లు పలికింది.

## రూపాయి తీరు అధ్వాన్నం.. ఆగ్నేయాసియా దేశాల్లో తీవ్రంగా నష్టపోతున్నది భారత కరెన్సీనే

ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువే అత్యంత దారుణంగా పడిపోతున్నదని, దక్షిణ/ఆగ్నేయాసియా దేశాల్లో భారత కరెన్సీ తప్ప.. మరే దేశ కరెన్సీ కూడా ఇంత అధ్వాన్న రీతిలో ప్రదర్శన ఇవ్వడం లేదని ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ పేర్కొన్నది. గత రెండేండ్లలో దాదాపు 5 శాతం, ఐదేండ్ల (జనవరి 2020 నుంచి)లో ఏకంగా 20 శాతానికిపైగా నష్టపోయిందని గురువారం తెలియజేసింది. ఇకపోతే రేటింగ్ ఉన్న 23 భారతీయ సంస్థల్లో 6 మాత్రమే బలపడుతున్న డాలర్‌తో ప్రభావితమవుతున్నాయని చెప్పింది.

### ఆర్బీఐ జోక్యంతో ఇబ్బందే: రాజన్

రూపాయి విలువ క్షీణతకు కారణం డాలర్ విలువ పెరుగుతూపోతుండటమేనని, ఇలాంటప్పుడు ఆర్బీఐ జోక్యం.. భారతీయ ఎగుమతుల్ని నష్టపర్చగలదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. దావోస్‌లో మాట్లాడుతూ.. గృహస్తుల వినియోగ సామర్థ్యం పెరిగేలా, ఉద్యోగావకాశాలు ఏర్పడేలా భారత ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. ఇదిలాఉంటే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ గురువారం మరో 9 పైసలు పడిపోయింది. 86.44 వద్ద స్థిరపడింది.

# మారుతి కార్ల ధరలకు రెక్కలు

రూ.32,500 వరకు పెంచిన ఆటోమొబైల్ దిగ్గజం




కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ..నూతన వాహన కొనుగోలుదారులకు షాకిచ్చింది. వచ్చే నెల 1 నుంచి అన్ని రకాల వాహన ధరలను రూ.32,500 వరకు పెంచుతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతో సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వాహన ధరలను పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థ రూ.3.99 లక్షల ప్రారంభ ధర కలిగిన ఆల్టో కే-10తోపాటు రూ.28.92 లక్షల గరిష్ఠ ధర కలిగిన ఇన్విక్టో మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

### సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో వాహన ధరల పెంపు ఇలా..

కాంప్యాక్ట్ కార్ సెలేరియో రూ.32,500 వరకు పెరగనున్నది.
ప్రీమియం మాడల్ ఇన్విక్టో రూ.30 వేల వరకు అధికంకానున్నది.
మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యాగన్-ఆర్ మాడల్ రూ.15 వేల వరకు ప్రియంకానున్నది.
స్విఫ్ట్ మాత్రం రూ.5 వేల వరకు పెరగనున్నది.
ఎస్‌యూవీ మాడళ్లు బ్రెజ్జా రూ.20 వేలు, గ్రాండ్ విటారా రూ.25 వేలు ప్రియంకానున్నాయి.
ఎంట్రీ లెవల్ స్మాల్ కారు ఆల్టో కే10 రూ.19,500, ఎస్-ప్రెస్ రూ.5 వేలు పెరగనున్నది.
ప్రీమియం కాంప్యాక్ట్ మాడల్ బాలెనో రూ.9 వేల వరకు అధికమవనుండగా, కాంప్యాక్ట్ ఎస్‌యూవీ ఫ్రాంక్స్ రూ.5,500, కాంప్యాక్ట్ సెడాన్ డిజైర్ రూ.10 వేల వరకు ప్రియంకానున్నాయి.

# రెడ్డీస్ లాభం 1,413 కోట్లు




రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.1,413 కోట్ల నికర కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.1,379 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం రెండు శాతం వృద్ధిని కనబరిచింది. అన్ని మార్కెట్లు ఆశించిన స్థాయిలో వృద్ధిని కనబరచడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.7,215 కోట్లుగా ఉన్న ఆదాయం ఈసారి రూ.8,359 కోట్లకు ఎగబాకింది. ఈ సందర్భంగా కంపెనీ కో-చైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ మాట్లాడుతూ..నూతనంగా కొనుగోలు చేసిన ఎన్ఆర్‌టీ బిజినెస్ రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్నదనని, నూతన ఔషధాలు విడుదల చేయడం, నిర్వహణ పనితీరు మెరుగుపడటం కూడా కలిసొచ్చిందన్నారు. గత త్రైమాసికంలో అమెరికా నుంచి రూ.3,383 కోట్ల ఆదాయం సమకూరినట్లు వెల్లడించింది. అలాగే భారత్‌లో విక్రయాలు రూ.1,180 కోట్ల నుంచి రూ.1,346 కోట్లకు పెరగగా, వృద్ధిపరంగా చూస్తే 14 శాతం అధికమైందన్నారు. యూరప్ నుంచి రూ.1,210 కోట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి రూ.1,436 కోట్ల ఆదాయం సమకూరింది. మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు స్వల్పంగా తగ్గి రూ.1,289.35 వద్ద ముగిసింది.

# పన్ను తగ్గితేనే.. కొనేది




### మార్కెట్‌లో డిమాండ్, వినిమయ శక్తి పెరగాలంటే బడ్జెట్‌లో ఐటీకి కోతలు పెట్టాలి: బార్క్‌లేస్

రాబోయే వార్షిక బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ)ను ప్రభావవంతంగా తగ్గించాలని, అప్పుడే మార్కెట్‌లో వినిమయం, డిమాండ్ పెరుగుతాయని గురువారం బార్క్‌లేస్ ఇండియా ప్రధాన ఆర్థికవేత్త ఆస్తా గుద్వానీ అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. ఈ క్రమంలోనే వృద్ధికి ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుద్వానీ పేర్కొన్నారు. మార్కెట్‌లో డిమాండ్ అండ్ సైప్లె పెరిగితే.. ప్రైవేట్ రంగంలోకి పెట్టుబడులూ పెద్ద ఎత్తున తరలివస్తాయని గుర్తుచేశారు.

### ఎక్సైజ్ సుంకం తగ్గాలి

ఇంధనంపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా.. వ్యక్తిగత ఆదాయానికి ఊతమిచ్చినట్టేనని, కొనుగోలు శక్తిని పెంచినట్టే అవుతుందని ఈ సందర్భంగా బార్క్‌లేస్ అభిప్రాయపడింది. ద్రవ్యోల్బణం కట్టడికీ దోహదపడుతుందన్నారు. కాగా, కొత్త పన్ను విధానాన్ని మరింత మంది పన్ను చెల్లింపుదారులు ఎంచుకునేలా ఈసారి బడ్జెట్‌లో ఆకర్షణీయ మార్పులు చేసే అవకాశాలున్నాయని బార్క్‌లేస్ అంచనా వేస్తున్నది. ఇక గత ఏడాది తెచ్చిన చివరి బడ్జెట్‌లో ఉద్యోగ ట్యాక్స్‌పేయర్స్‌కు స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,000లకు పెంచిన విషయం తెలిసిందే. అలాగే పెన్షనర్ల కోసం కుటుంబ పెన్షన్‌పై కొత్త పన్ను విధానం కింద మినహాయింపును రూ.25,000లకు పెంచారు.

### వృద్ధికి ఊతమివ్వాలి: పరిశ్రమ

వచ్చే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితుల్ని పెంచాలని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహించే నిర్ణయాలు తీసుకోవాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. సులభతర వ్యాపార నిర్వహణకు అనువైన ప్రోత్సాహకాలుండాలని, అప్పుడే దేశ జీడీపీకి బలం చేకూరగలదని ఆయా రంగాలు విశ్వసిస్తున్నాయి. ఈ క్రమంలోనే బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి పచ్చజెండా ఊపవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఇది 74 శాతంగా ఉన్న విషయం తెలిసిందే. ఇక 2014 నుంచి యథాతథంగానే ఉంటున్న గృహ రుణ వడ్డీ చెల్లింపులపై పన్ను మినహాయింపు పరిమితిని రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచాలన్న డిమాండ్లు నిర్మాణ రంగం నుంచి వస్తున్నాయి. పెరిగిన భూమి ధరలు, నిర్మాణ వ్యయం దృష్ట్యా ఇది తప్పనిసరి అన్న వాదనలు వారి నుంచి వస్తున్నాయి.

### నిర్మాణాత్మక సంస్కరణలు రావాలి: దువ్వూరి

ఈసారి బడ్జెట్‌లో రాజకీయంగా కష్టతరమైన నిర్మాణాత్మక సంస్కరణల్ని సైతం అమలుపర్చే దిశగా మోదీ సర్కారు వెళ్లాల్సిన అవసరం ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అభిప్రాయపడ్డారు. అప్పుడే దిగాలుపడిన దేశ ఆర్థిక వృద్ధిరేటును తిరిగి ఉత్సాహపర్చవచ్చని, ఉద్యోగావకాశాల్నీ పెంచవచ్చన్నారు. 'కేంద్రంలో మూడోసారి కొలువుదీరిన మోదీ సర్కారుకు ఇది తొలి పూర్తిస్థాయి బడ్జెట్. తమ అపారమైన రాజకీయ చతురతను ఉపయోగించి నిర్మాణాత్మక సంస్కరణలు తెచ్చేందుకు కృషి చేయాలి' అన్నారు. వ్యక్తుల చేతికి మరింత నగదు అందితే వినిమయం పెరుగుతుందని.. ఇది ఉత్పత్తి, ఉద్యోగ కల్పన, వృద్ధిరేటుకు దోహదం చేయగలదన్నారు. కాబట్టి ఆ దిశగా నిర్ణయాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

# జీవిత కాల గరిష్టానికి బంగారం

## ధర 11 నెలల్లోనే 32 శాతం పుత్తడి ధర పెరుగుదల



అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు ధగధగమని మెరుస్తున్నాయి. గురువారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ. 17 వృద్ధితో రూ.82,900లకు చేరుకుని తాజాగా మరో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం తులం బంగారం ధర రూ. 82,730 వద్ద ముగిసింది. గతేడాది ఫిబ్రవరి 23న రూ.62,720 పలికిన పది గ్రాముల బంగారం ధర గురువారం (2025 జనవరి 23) రూ.82,900 పలికింది. అంటే 11 నెలల్లోనే బంగారం బంగారం తులం ధర రూ. 20,180 (32.17 శాతం) పెరిగింది. వరుసగా ఏడో సెషన్‌లోనూ 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.170 పెరిగి రూ.82,500లతో తాజా జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం ఇదే బంగారం తులం ధర రూ.82,330 స్థిర పడింది. గత ఏడు సెషన్లలో 99.9 శాతం, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.2,320 చొప్పున వృద్ధి చెందింది. ఇదిలా ఉంటే గురువారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ.93,500 పలికింది. బుధవారం కిలో వెండి ధర రూ.94,000 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ గిరాకీ గల బంగారానికి దేశీయ బులియన్ మార్కెట్లో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి డిమాండ్ పుంజుకోవడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గురువారం గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.19 (0.02 శాతం) పెరిగి రూ.79,583లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ఫ్యూచర్స్ ధర రూ.422 (0.46 శాతం) తగ్గి రూ.91,522 లకు చేరుకుంది. బుధవారం కిలో వెండి ధర రూ.91,944 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 13.20 డాలర్లు (0.48 శాతం) తగ్గి 2,757.70 డాలర్లకు చేరుకుంది. యూఎస్ డాలర్, యూఎస్ ట్రెజరీ బాండ్ల ధరల్లో రికవరీతో బంగారం ధరలు ఫ్లాట్ నుంచి నెగెటివ్‌గా మారాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమొడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ చెప్పారు. బుధవారం యూఎస్ డాలర్ ఇండెక్స్, ట్రెజరీ బాండ్లు పాజిటివ్‌గా ముగిశాయి. దీనివల్ల గురువారం బంగారం ధర పెరిగిందని సౌమిల్ గాంధీ తెలిపారు. వచ్చే ఒకటి, రెండు రోజుల్లో బంగారం రికార్డు గరిష్టాలకు చేరుతుందని అగుమెంట్ రీసెర్చ్ హెడ్ రెనిషా చైనానీ చెప్పారు. వివిధ దేశాల నుంచి దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కూడా బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పుంజుకోవడానికి కారణమయ్యాయి. సిల్వర్ కామెక్స్‌లో ఔన్స్ వెండి ధర 1.03 శాతం పతనంతో 31.10 డాలర్లు పలికింది. కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారని రెనిషా చైనానీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించే విధానాలతో ద్రవ్యోల్బణం పెరిగిపోయే అవకాశం ఉందని, యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లు తగ్గించకపోవచ్చునని చెప్పారు. ప్రపంచంలోనే కెనడాలోనే ఎక్కువగా వెండి తయారవుతుంది. మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వెండిపై ట్రంప్ సుంకాలు విధిస్తారా..? లేదా..? అన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది.

# తక్కువ పెట్టుబడితో.. రోజుకు రూ.10 వేలు లాభం



ప్రభుత్వ ఉద్యోగాలా లేవు. ప్రైవేట్ ఉద్యోగాలు ఉన్నా.. వాటికి ఎక్కడ చూసినా.. విపరీతమైన పోటీ ఉంది.. ఉంటోంది. దీంతో సొంతంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించుకొందామా? అంటే.. వాటిని ప్రారంభిస్తే.. నష్టాలు వస్తాయేమో అనే మీమాంసం... పలువురిని టెన్షన్ పెడుతోంది. అలాంటి వేళ.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే వ్యాపారాలు కొన్ని ఉన్నాయి. అంతేకాదు.. ఓ వేళ మీరు వ్యాపారం ప్రారంభిస్తే.. ప్రభుత్వం సైతం మీకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తుంది. అదే గొర్రెల పెంపకం వ్యాపారం. ప్రస్తుత వేళ.. ఈ వ్యాపారం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత రెండవ స్థానంలో ఉంది. అంతేకాదు.. అతి పెద్ద వ్యాపారంగా కూడా ఎదిగింది. దీనిలో ఓ ప్రత్యేకత సంతరించుకొంది. ఇందులో నష్టం చాలా తక్కువగా ఉంటుంది. గొర్రెల మాంసం, పాలకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అందువల్ల ఈ వ్యాపారంలోని లాభాలు అధికంగా ఉంటాయి. నష్టాలు చాలా స్వల్పంగా ఉంటాయని ఈ వ్యాపారం చేసిన వారు చెబుతారు. గొర్రెల మాంసంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే గొర్రె పాలలో అధిక ఔషధ గుణాలు ఉంటాయి.ఇక గొర్రెల కాళ్ల నుంచి ఎన్నో రకాల ఉత్పత్తులు తయారవుతాయి. దీంతో గొర్రెల వ్యాపారంతో భారీగా నగదు సంపాదించవచ్చు. కానీ ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలంటే.. సరైన అవగాహన ఉండాలి. లేకుంటే నష్టాల పాలయ్యే అవకాశాలే ఎక్కువ. గొర్రెల పెంపకంలో కొన్ని మెళకువలు: వీటి పెంపకంలో కొన్ని మెళకువలు పాటించాల్సి ఉంటుంది. వాటిని జాగ్రత్తగా పాటిస్తే.. మంచి ఆదాయం సమకూరుకోవచ్చు. ఓ వేళ గొర్రెలను పెంచుతోంటే.. వాటిని తరచు శుభ్రం చేయాలి. వాటికి ఫెనైల్ లేదా డిజిన్ఫెక్టెంట్ స్ప్రే చేయడం ద్వారా గొర్రెలను సంక్రమణాల నుంచి రక్షించవచ్చు. శుభ్రతే.. గొర్రెలకు వ్యాధుల నుంచి కాపాడుతోంది. ఇక గొర్రెలను చలికాలంలో చాలా ప్రత్యేకంగా చూసుకోవాల్సి ఉంది. చల్లని వాతావరణంలో గొర్రెలను వేడిగా ఉంచేందుకు... నేలపై పసుపు చల్లి.. నీటి నుంచి వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి గోడలకు రంగ వేయాల్సి ఉంటుంది. దీని ద్వారా హానికరమన సూక్షజీవాలను తొలగించవచ్చు. దీని ద్వారా గొర్రెలకు వేగంగా వ్యాధులు సంక్రమించవు. ఇక గొర్రెల వయస్సు, బరువు ప్రకారం.. పోషకాహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. చలికాలంలో వాటికి రోగనిరోధక శక్తిని పెంచేందుకు బలవర్ధకమైన ఆహారం అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం మటన్‌కు భారీగా డిమాండ్ ఉంది. అటువంటి పరిస్థితుల్లో.. ఈ వ్యాపారాన్ని చేపట్టేందుకు అత్యధికులు ఆసక్తి కనబరుస్తున్నారు. గొర్రెల పెంపకంలో మంచి సంరక్షణ, సరైన పోషకాహారం ఇవ్వడం ద్వారా ఇది రైతుల కోసం ఒక స్థిర ఆదాయ వనరుగా మారుతోంది. నిపుణుల సూచనలను పాటించడం ద్వారా గొర్రెల పెంపకం మరింత లాభసాటిగా మారుతోంది. ఈ వ్యాపారం వల్ల స్వల్ప వ్యవధిలో.. అధిక మొత్తంలో నగదు సంపాదించే అవకాశం ఉంది. అదీకాక ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలను కొంటే.. బ్యాంకులకు కానీ.. పశు సంవర్ధక శాఖ అధికారులను కానీ సంప్రదిస్తే.. అందుకు సంబంధించిన వివరాలను వారు వివరిస్తారు.

## జియో నూతన ప్రీపెయిడ్ ప్లాన్లు

టెలికం దిగ్గజం రిలయన్స్ జియో ప్రీపెయిడ్ యూజర్లకోసం కొత్తగా వాయిస్, ఎస్ఎంఎస్ ప్లాన్లను ప్రవేశపెట్టింది. టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ సూచనల మేరకు డాటా అవసరంలేని కస్టమర్లకోసం తప్పనిసరిగా వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతో కూడిన ప్లాన్లను ప్రవేశపెట్టాలనే సూచనలకు అనుగుణంగా జియో ఈ నూతన ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 84 రోజుల కాలపరిమితితో రూ.458 ప్లాన్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, వెయ్యి ఎస్ఎంఎస్‌లు, రూ. 1,958 ప్లాన్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్‌కాల్స్‌తోపాటు 3,600 ఎస్ఎంఎస్‌లు 365 రోజుల ప్యాక్‌ను అందిస్తున్నది.




# స్పోర్ట్స్

# సినిమా చిత్రం

## సర్ఫరాజ్?ను తప్పించిన విరాట్ కోహ్లీ!





సర్ఫరాజ్ ఖాన్ ఐపీఎల్ కెరీర్- ఫిట్?నెస్ లేకపోవడం వల్లే ఆర్సీబీ నుంచి తీసేశారు!

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ 2 నెలల్లో 17 కేజీల బరువు తగ్గి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాడు. అధిక బరువు కారణం కెరీర్?కు అడ్డంకిగా మారడం వల్ల సర్ఫరాజ్ ఇటీవల ఫిట్?నెస్?పై దృష్టి పెట్టాడు. కఠినమైన వర్కౌట్లు, పక్కా డైట్ ప్లాన్?తో సర్ఫరాజ్ రెండు నెలల వ్యవధిలోనే బరువు తగ్గి ఫుల్? ఫిట్?గా మారాడు.

### ఆర్సీబీ నుంచి తీసేశారు

అయితే సర్ఫరాజ్? అధిక బరువు కారణంగా కెరీర్ ప్రారంభం నుంచే ఫిట్?నెస్ ట్రోలింగ్?కు గురయ్యాడు. 2015లోనే ఐపీఎల్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున అరంగేట్రం చేసినా ఆ తర్వాత ఫిట్?నెస్ కారణాలు చూపించి ఫ్రాంచైజీ అతడిని వదులుకుంది. ఈ విషయాన్ని అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ స్వయంగా తనతో చెప్పాడట. దీనిపై తాజాగా మీడియాతో మాట్లాడిన సర్ఫరాజ్ అప్పుడు ఏం జరిగిందో చెప్పాడు. '2016లో ఫిట్?నెస్ సమస్య వల్లే నన్ను ఆర్సీబీ జట్టు నన్ను వదులుకుంది. ఈ విషయాన్ని విరాట్ కోహ్లీనే నాకు చెప్పాడు. అయితే నా టాలెంట్?పైనా తమకు ఎలాంటి సందేహం లేదని, కానీ నా ఫిట్?నెస్ కెరీర్?లో ఇంకో స్థాయికి చేరుకోనివ్వడం లేదని నేరుగా చెప్పాడు. ఆ సయమంలో విరాట్ నాతో నిజాయిగా మాట్లాడి, నా పరిస్థితి గురించి అర్థమయ్యేలా చెప్పాడు' అని సర్ఫరాజ్ తనకు విరాట్?కు మధ్య ఆనాడు జరిగిన సంభాషణ గురించి చెప్పుకొచ్చాడు.

### మెగా వేలంలో అన్?సోల్డ్

ఆ తర్వాత ఐపీఎల్?లో దిల్లీ క్యాపిటల్స్ జట్టుతో చేరినా పెద్దగా ఆకట్టుకోలేదు. దీంతో గతేడాది అంతర్జాతీయ అరంగేట్రం చేసినా, 2024 డిసెంబర్?లో జరిగిన మెగా వేలంలో అతడిని కొనుగోలు చేయడానికి ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. దీంతో సర్ఫరాజ్ అన్?సోల్డ్?గా మిగిలిపోయి, 2025 ఐపీఎల్?లో ఆడలేదు. అతడు ఐపీఎల్?లో ఆఖరిసారిగా 2023లో ఆడాడు. అలా అతడికి తన అధిక బరువు ఐపీఎల్?లో అవకాశాలు రాకుండా చేసింది. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్?లో నిలకడగా ఆడాడు. రంజీ ట్రోఫీలో నిలకడగా రాణిస్తూ పరుగులు చేయడం వల్ల గతేడాది టీమ్ఇండియా పిలుపు అందుకున్నాడు. ఒకరకంగా చెప్పాలంటే సర్ఫరాజ్ కాస్త ఆలస్యంగానే జాతీయ జట్టులో అరంగేట్రం చేశాడు. ఇక పలు కారణాల వల్ల ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక కాలేదు.

### గ్యాప్?లో 17 కిలోలు తగ్గుదల

ఈ గ్యాప్?లో ఫిట్?నెస్?పై సీరియస్?గా దృష్టి పెట్టిన సర్ఫరాజ్ బరువు తగ్గేందుకు కసరత్తులు మొదలు పెట్టాడు. కఠినమైన కసరత్తులు, రన్నింగ్, స్విమ్మింగ్, డైట్?తో ఇప్పుడు స్లిమ్?గా మారాడు. దీనికి సంబంధించిన ఫొటోను సైతం అతడే రీసెంట్?గా సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. తాను ఫుల్ ఫిట్?గా ఉన్నానని, తదుపరి సిరీస్?లకు తన పేరును పరిశీలించాలని ఇలా హింట్ ఇచ్చాడని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా, సర్ఫరాజ్ ఖాన్ భారత్? తరఫున 6 టెస్ట్ మ్యాచ్?ల్లో 371 పరుగులు చేశాడు. ఇందులో 1 సెంచరీ, 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## యాక్టింగ్ మానేద్దామనుకున్నా!





ఇంతటి భారీ కాంపిటీషన్ లో కూడా ఇరవై ఏళ్ల మైలు రాయిని అందుకున్నారు నటి రెజీనా కసాండ్రా. ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నంత కెరీర్ టైమ్ హీరోయిన్లకు ఉండదు. హీరోలకు వయసుతో సంబంధం లేకుండా ఆఫర్లొస్తే హీరోయిన్లకు మాత్రం కేవలం యంగ్ ఏజ్ లో ఉన్నప్పుడే ఆఫర్లు వస్తుంటాయి. అందులోనూ మళ్లీ విపరీతమైన కాంపిటీషన్. ఇంతటి భారీ కాంపిటీషన్ లో కూడా ఇరవై ఏళ్ల మైలు రాయిని అందుకున్నారు నటి రెజీనా కసాండ్రా. మోడల్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన రెజీనా, 2005లో ఓ తమిళ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత 2010లో సుధీర్ బాబుతో కలిసి ఎస్ఎమ్ఎస్ అనే సినిమాలో నటించి ఆ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. మొదటి సినిమాతోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రెజీనా ఆ తర్వాత కెరీర్లో ఎన్నో విభిన్న పాత్రల్లో నటించారు. అ..! ఎవరు లాంటి సినిమాల్లో విభిన్న రోల్స్ చేసి ఆడియన్స్ ను ఆశ్చర్యపరిచిన రెజీనా ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా ముందుకొచ్చి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. %ూశ్రీంశీ =ఝు౦% - వర్మ హార్రర్ కామెడీపై అదిరిపోయే అప్డేట్ ఫిల్మ్ ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లవుతున్నా తానింకా కొన్ని విషయాల్లో టాప్ ప్లేస్ లో లేనన్నారు. గత కొన్నేళ్లుగా తాను వరుసపెట్టి సినిమాలు చేయడం లేదని, అయినప్పటికీ 20 ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగడమంటే చిన్న విషయం కాదని, 20 ఏళ్ల కెరీర్ ను మైల్ స్టోన్ గా ఎందుకు చూస్తారో తనకు ఇప్పుడే అర్థమైందని చెప్పిన రెజీనా కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు. మధ్యలో వర్క్ చేయాలనిపించక యాక్టింగ్ మానేద్దామని డిసైడ్ అయినట్టు చెప్పిన రెజీనా ఒప్పుకున్న సినిమాలు పూర్తి చేశానని, ఆ తర్వాత 2018 నుంచి మళ్లీ వరుస ఛాన్సులొచ్చాయని చెప్పారు. ఒకేలాంటి పాత్రలు చేయకూడదని అప్పుడే నిర్ణయించుకున్నట్టు రెజీనా తెలిపారు. కెరీర్ స్టార్టింగ్ లో టాలీవుడ్ లో ఉదయం 6 గం.లకే డైలాగ్ పేపర్ తెచ్చి ఇచ్చేవాళ్లని, కానీ ఆ టైమ్ లో తెలుగు రాకపోవడంతో ఎంతో కష్టమైందని రెజీనా చెప్పారు. - ఊహించని జాక్ పాట్ కొట్టిన బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ! డైలాగులన్నింటినీ బాగా శ్రమించి కంఠస్థం చేసి, అందులోని ఎమోషన్స్ ను అర్థం చేసుకుని లైన్ టూ లైన్ ప్రాక్టీస్ చేసేదాన్నని, ఇండస్ట్రీకి వచ్చేముందు యాక్టింగ్ అంటే సినిమాలో నటించి, వచ్చేయడమే అనుకున్నానని, అప్పట్లో పీఆర్, సోషల్ మీడియా కు ఉన్న ప్రాధాన్యత తెలియలేదని తర్వాత్తర్వాత అన్నీ అలవాటయ్యాయని, ఇప్పుడు సోషల్ మీడియా వల్లే తన పనిని ఆడియన్స్ లోకి తీసుకెళ్తున్నట్టు రెజీనా తెలిపారు. ప్రస్తుతం సుందర్. సి దర్శకత్వంలో నయనతారతో కలిసి మూకుతి అమ్మన్2 లో నటిస్తున్నారు రెజీనా.

## ముగిసిన రసెల్ కెరీర్- లాస్ట్ మ్యాచ్?లోనూ
## 240 స్ట్రైక్? రేట్?తో విధ్వంసం



### ఆఖరి మ్యాచ్ ఆడేసిన ఆల్?రౌండర్ రసెల్- ఇకపై ఆ లీగ్?ల్లోనే!

వెస్టిండీస్ స్టార్ ఆల్?రౌండర్ 37ఏళ్ల అండ్రూ రసెల్ తన ఇంటర్నేషనల్ కెరీర్?లో చివరి మ్యాచ్ ఆడేశాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20 సిరీస్?లో భాగంగా తాజాగా జరిగిన రెండో మ్యాచ్?తో రసెల్ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. కాగా, స్వదేశంలో జరిగే ఆస్ట్రేలియా సిరీస్?లో రెండు మ్యాచ్?ల తర్వాత కెరీర్ ముగించనున్నట్లు రసెల్ ఇటీవలే ప్రకటన చేశాడు. ఇక తాజా మ్యాచ్?తో రసెల్ 15ఏళ్ల కెరీర్?కు ఎండ్ కార్డ్ పడింది.

### రసెల్?కు ప్రత్యేక గౌరవం

ఈ మ్యాచ్? ఆరంభానికి ముందు వెస్టిండీస్- ఆస్ట్రేలియా ఆటగాళ్లు రస్సేల్?కు మైదానంలో ఇరువైపులా నిలబడి చప్పట్లతో స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేసుకుంటూ రసెల్ గ్రౌండ్?లోకి వచ్చాడు. అతడికి గోల్డెన్ బ్యాట్ బహుకరించారు.

### అందరికీ థాంక్స్

మ్యాచ్ అనంతరం రసెల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విండీస్ క్రికెట్ బోర్డు, అభిమానులకు థాంక్స్ చెప్పాడు. 'ఈ అవకాశం వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. సొంత (విండీస్) ప్రేక్షకుల ముందు చివరి మ్యాచ్ ఆడటం చాలా ఆనందంగా ఉంది. వెస్టిండీస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ అనేక మ్యాచ్?లు ఆడటం సంతోషంగా ఉంది. జట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. నాకు ఇన్నేళ్ల కెరీర్?లో మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు' అని రసెల్ అన్నాడు.

### ఆఖరి మ్యాచ్?లోనూ ఫైర్ ఇన్నింగ్స్

కెరీర్?లో చివరి మ్యాచ్?లోనూ రసెల్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్?లో ఏడో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చి రసెల్ రఫ్ఫాడించాడు. 15 బంతుల్లోనే 240 స్ట్రైక్ రేట్?తో 36 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 4 సిక్స్?లు ఉండడం విశేషం. దీంతో విండీస్ 20 ఓవర్లలో 172 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో ఆసీస్ ఈ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి అందుకుంది. జోష్ ఇంగ్లిష్ (78 పరుగులు), కామెరూన్ గ్రీన్ (56) అదరగొట్టారు.

### ఇదీ కెరీర్?


2010లో రసెల్ టెస్ట్ మ్యాచ్?తో అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించాడు. శ్రీలంకతో అరంగేట్రం చేశాడు. అయితే రసెల్?కు అదే తొలి, ఆఖరి టెస్టు మ్యాచ్ అయ్యింది. ఎక్కువగా టీ20, వన్డేల్లోనే ఆడాడు. 86 %ు%20 మ్యాచ్?లలో వెస్టిండీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో 1122 పరుగులు చేశాడు. అలాగే 61 వికెట్లు పడగొట్టాడు. ఇక 56 వన్డేలు ఆడిన రసెల్ 1034 రన్స్ చేశాడు. 70 వికెట్లు కూల్చాడు. కాగా, వెస్టిండీస్ 2012, 2016లో టీ20 వరల్డ్?కప్ ఛాంపియన్?గా నిలిచింది. ఈ రెండు ప్రపంచకప్ జట్లలో రసెల్ సభ్యుడు.



### ఇకపై లీగ్ మ్యాచ్?లే

అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికిన రసెల్ ఇకపై ఫ్రాంచైజీ లీగ్?ల్లో ఆడనున్నాడు. అటు ఐపీఎల్ సహా ఆయా దేశాల డొమెస్టిక్ లీగ్?ల్లో రసెల్ కొనసాగుతాడు. ప్రస్తుతం ఐపీఎల్?లో రసెల్ కోల్?కతా నైట్?రైడర్స్ తరఫున ఆడుతున్నాడు.

## వీరమల్లుతో బాక్సాఫీస్ బద్దలు కొట్టనున్న పవన్ కళ్యాణ్



సినిమాకు భారీ ఓపెనింగ్ కలెక్షన్స్ ఇవ్వాలని మెగా అభిమానులు కంకణం కట్టుకున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయల కారణంగా కొంత కాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత ఆయన హరిహర వీరమల్లు సినిమాతో థియేటర్లలో సందడి చేయనున్నారు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూలై 24న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. కెరీర్ లో తొలిసారిగా పవన్ పీరియాడికల్ పాత్రలో కనిపించనున్నందన ఈ మూవీకి ఫుల్ హైప్ వచ్చింది. అయితే ఈ సినిమా రేపు విడుదల కానున్నందున ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ జోరందుకున్నాయి. ఓవర్సీస్ తోపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రీమియర్ షోల పడనున్నాయి. పలు చోట్లు ఓపెనింగ్ డే టికెట్లు సోల్డ్ ఔట్ అయ్యాయి. ఇప్పటికే ఈ సినిమాకు ఫుల్ హైప్ రావడం వల్ల టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. దీంతో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల మొహాల్లో నవ్వులు పూస్తున్నాయి. రేంజ్ హైప్ వీరమల్లుకు ఎందుకు లేదు? పవన్ ఏమన్నారంటే? మరోవైపు ఈ సినిమాకు భారీ ఓపెనింగ్ కలెక్షన్స్ ఇవ్వాలని మెగా అభిమానులు కంకణం కట్టుకున్నారు. అటు ఆయనే స్వయంగా ప్రమోషన్స్ లో దిగడంతో ఫుల్ బజ్ వచ్చింది. దీంతో ఈ సినిమాకు వచ్చిన హైప్ లో పవర్ స్టార్ కెరీర్ లోనే ఇది అత్యధిక ఓపెనింగ్స్ సాధించేలా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాల పండితులు అంచనా వేస్తున్నారు. టికెట్ల అమ్మకాలలోనూ పవర్ స్టార్ క్రేజ్ కనిపిస్తోంది. చూడాలి మరి ఈ సినిమా ఓపెనింగ్ రోజు వసూళ్లు ఏ రేంజ్ లో ఉంటాయో. - వర్మ హార్రర్ కామెడీపై అదిరిపోయే అప్డేట్ కాగా, ఐదేళ్ల ముందే ఈ సినిమా ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి ఈ సినిమాను ప్రారంభించారు. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఆయన తప్పుకోగా, జ్యోతికృష్ణ టేకోవర్ చేశారు. అనేక సార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ సినిమా రీసెంట్ గా పూర్తయ్యింది. కోహినూర్ వజ్రం, భారతీయ సంస్కృతి ఇథి వృత్తంగా ఇది తెరకెక్కింది. ఇక గురువారం నుంచి థియేటర్లలో సందడి చేయనుంది. ఏ ఎమ్ రత్నం ఈ సినిమా సమర్పించగా, ఏ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. కీరవాణి సంగీతం అందించారు. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించగా, బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ఔరంగజేబు పాత్రలో కనిపించన్నురు.

## రానాకు మళ్లీ ఈడీ నోటీసులు!



ఈడీ అధికారులకు తిరిగి లేఖ రాశారు. ముందస్తు కార్యక్రమాలు, సినిమా షూటింగ్స్ ఉన్న కారణంగా జులై 23న అంటే నేడు విచారణకు హాజరు కాలేనని తెలిపారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్- ఈడీ విచారణను వేగవంతం చేసింది. ఆ నేపథ్యంలో ఇప్పటికే టాలీవుడ్ తో పాటు పలు భాషలకు చెందిన సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. ఫలానా తేదీ నాడు విచారణకు ఇప్పటికే హాజరు కావాలని ఆదేశించింది. అందులో టాలీవుడ్ హల్క్ రానా దగ్గుబాటి కూడా ఉన్న విషయం తెలిసిందే. రానాతో పాటు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మికి జులై 21న నోటీసులు జారీ చేశారు ఈడీ అధికారులు. జులై 23న రానా దగ్గుబాటి, 30న ప్రకాష్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. పాన్?కార్డు సహా బ్యాంక్ లావాదేవీలను తీసుకురావాలని నోటీసుల్లో స్పష్టం చేసినట్లు సమాచారం. రేంజ్ హైప్ వీరమల్లుకు ఎందుకు లేదు? పవన్ ఏమన్నారంటే? అయితే ఇటీవల రానా.. ఈడీ అధికారులకు తిరిగి లేఖ రాశారు. ముందస్తు కార్యక్రమాలు, సినిమా షూటింగ్స్ ఉన్న కారణంగా జులై 23న అంటే నేడు విచారణకు హాజరు కాలేనని తెలిపారు. అందుకే విచారణకు సంబంధించి మరో తేదీ కావాలని కోరారు. దీంతో తాజాగా ఈడీ అధికారులు మరోసారి రానానుకు నోటీసులను పంపారు. అందులో ఆగస్టు 11వ తేదీన విచారణకు హాజరు కావాలని తెలిపారు. ప్రస్తుతం ఆ విషయం టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. మరోవైపు.. నటులు ప్రకాష్ రాజ్ ఈ నెల 30న, విజయ్?దేవరకొండ ఆగస్టు 6న, మంచులక్ష్మి ఆగస్టు 13 తేదీల్లో తమ ఎదుట విచారణకు హాజరుకావాలంటూ ఈడీ అధికారులు నోటీసుల్లో మళ్లీ పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝు౦% - వర్మ హార్రర్ కామెడీపై అదిరిపోయే అప్డేట్ కాగా.. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల ప్రచారానికి సంబంధించి ఈడీ.. మనీలాండరింగ్ కోణంలో విచారణ చేపడుతోంది. ఆ యాప్ ల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ ఆరోపణలు చేస్తోంది. అందుకే బెట్టింగ్ యాప్?లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్లు, ఇన్ఫ్లుయెన్సర్లపై ఇటీవల కేసులు నమోదు చేసింది. వారిలో రానా, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మితోపాటు అనేక మంది ఉన్నారు. అనన్య నాగళ్ల, యాంకర్ శ్యామల, నాయని పావని, నేహా పఠాన్, సిరి హనుమంత్, టేస్టీ తేజ, సుప్రీత, విష్ణు ప్రియ, రీతూ చౌదరి, సావిత్రి, వాసంతి కృష్ణన్, నీతు అగర్వాల్, అమృతి చౌదరి, పద్మావతి, సన్నీ యాదవ్ సహా పలువురు ఉన్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com